RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 137 బుధవారం, జూలై 3, 2024 పేజీలు : 4

### నిరుద్యోగులకు గుడ్ న్యూస్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు తీపికబురు పంపింది. టిజిఎస్ఆర్టిసిలో ఖాళీగా ఉన్న 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), డిఎం, ఎటిఎం, మెకానికల్ ఇంజినీర్ 40, అసిస్టెంట్ ఇంజినీర్ సివిల్ విభాగంలో 23, మెడికల్ ఆఫీసర్ 14, సెక్షన్ ఆఫీసర్ సివిల్ విభాగంలో 11, అకౌంట్స్ ఆఫీసర్ 6 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

### రైతు ఆత్మహత్యపై...

# స్పందించిన రేవంత్

## విచారణకు ఆదేశం




**ఖమ్మం:** ఖమ్మం జిల్లాకు చెందిన రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రభాకర్ మృతిపై పలువురు మంత్రులు స్పందించి.. విచారణ వేగవంతం చేయాలని ఆదేశించగా.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం రెస్పాండ్ కావడంతో ప్రభాకర్ సూసైడ్ ఇష్యూను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా, ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దటూరుకు చెందిన ప్రభాకర్ అనే రైతు తన భూమిని కొందరు కబ్జా చేశారని.. పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆవేదనతో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ప్రభాకర్ సూసైడ్‌పై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది.

### ఉత్తర్‌ప్రదేశ్‌లో పెను విషాదం..

# ఆధ్యాత్మిక కేంద్రంలో తొక్కిసలాట...


## 87 మంది దుర్మరణం



**హత్రాస్:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. హత్రాస్ తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య అంతకం తకు పెరిగుతోంది. 87 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి అందిన లెక్కల ప్రకారం, 50-60 మంది మరణించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. తొక్కిసలాటలో కనీసం 50 మంది మరణించారని హత్రాస్ జిల్లా కలెక్టర్ ఆశిష్ కుమార్ ధృవీకరించారు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉ ఒదన్నారు. సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నకొద్దీ మృతదేహాలు వెలుగు చూస్తున్నాయన్నారు.. హత్రాస్ జిల్లాలో శివుడికి సంబంధించిన ధార్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం ముగియగానే, తొక్కిసలాట జరిగింది. మానవ్ మంగళ్ మిలన్ సద్భావనా సమాగం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అకాస్మత్తులగా తొపులాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అంతా బయటకు వచ్చారని, డ్రెయిన్ పైన రోడ్డు నిర్మించారని, అంతా అందులోపడి నలిగిపో యారని చెప్పారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

### వైఎస్ఆర్ జయంతి... రేవంత్, భట్టిలకు

# షర్మిల ఆహ్వానం



హైదరాబాద్: ఉమ్మడి ఎపి మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను ఆయన కుమార్తె షర్మిల నిర్వహించనున్నారు.. ఈ నెల ఎనిమిదో తేదిన జరిగే ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆమె ఆహ్వానించారు.. నేటి ఉదయం ఆమె సిఎం, డిప్యూటీ సిఎంల ఇంటికి వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రాలు అందజేశారు.

### డ్రగ్స్ మాట వినబడాలంటే భయపడాలి..

# చిరంజీవిని అభినందిస్తున్నా

### : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్రంలో నేరాలను ఎదుర్కోవడంలో సైబర్ క్రైం టీమ్ సమర్ధవంతంగా పని చేస్తోందని.. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం ప్రభుత్వ బాధ్యత. అందుకే పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించాం. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్ అని అన్నారు. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. డ్రగ్స్ నియంత్రణకు సిబ్బం దిని కేటాయించామని.. గంజాయి మత్తులో నేరాలు జరుగుతు న్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చిన్నారులపై జరుగుతున్న దాష్టీకాలకు కారణం మాదకద్రవ్యాలే.. తెలంగాణ యువకులు డ్రగ్స్ కు బాని సలు కాదు.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం కోరారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్థవ ంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించా ల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. డ్రగ్స్ మహ మ్మారిపై అవగాహన కార్యక్రమంలో భాగస్వామి అయిన మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నా.

# ఉప ముఖ్యమంత్రి భట్టి చైర్మన్‌గా రైతు భరోసా మంత్రివర్గ ఉప సంఘం



హైదరాబాద్: రైతుభరోసాపై మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని జూన్ 22న మంత్రివర్గం నిర్ణయించింది. ఆ మేరకు రైతు భరోసా మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎంపిక చేసింది. కమిటీలో సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. రైతు భరోసా విధి విధానాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేయనుంది.

### ముచ్చటగా మూడోసారి కూడా...

# వంద సీట్లు లోపే

## కాంగ్రెస్ పై మోదీ కౌంటర్



న్యూఢిల్లీ: తమకు దేశం మొదటి ప్రాధాన్యత అని అన్నారు. విపక్ష నేతలు మణిపూర్‌పై చర్చించాలని పట్టుబడుతున్నా, లోక్‌సభలో గందరగోళం నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ తన విమర్శల దాడిని కొనసాగించారు. అవినీతిని అసలు సహించేది లేదని చెప్పారు. ప్రజలు తమను మరోసారి ఎన్నుకున్నారని, కొంతమంది బాధను తాను అర్థం చేసుకోగలనని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ఈ రోజు పార్లమెంట్‌లో ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. తమకు దేశం ముఖ్యమని, ఏ విషయంలోనైనా దీన్నే ప్రాధాన్యతగా తీసుకుంటామని చెప్పారు. ఎన్ని కుట్రలు ఆరోపణలు చేసినా, విపక్షాలు ఓడిపోయాయన్నారు. పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాలను నమ్మి తమను మూడోసారి దేశ ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. దేశ ప్రజలు సెక్యులరిజం కోసం ఓటేసి మమ్మల్ని గెలిపించారని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరించారని చెప్పారు.

# సైబర్ నేరాలే పెద్దవి: సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అధికారుల్లో నైపుణ్యంతో పాటు ఆత్మస్థైరాన్ని నింపడం తమ బాధ్యత అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని వసతులను కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నార్కోటిక్ బ్యూరో ఫోటో ఎగ్జిబిషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి తిలకించారు. వాల్‌బోర్డుపై మార్పు మన ప్రభుత్వ బాధ్యత అని సిఎం రాశారు. యాంటి నార్కోటిక్ బ్యూరో కోసం 27 కార్లు, 40 ద్విచక్ర వాహనాలు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో కోసం 14 కార్లు, 30 ద్విచక్రవాహనాలను రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు.

మధ్యతరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్ల తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు.

## సంపాదకీయం

### ప్రతిపక్షాల ఆధిక్యత

# ఆత్మరక్షణలో మోడీ..!

భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొన్న అతిపెద్ద సవాల్ 21 నెలల పాటు ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ. ఇది జరిగి 50 ఏళ్ళవుతున్నా ఇంకా దాని దుష్ఫలితాలు మనలను వెంటాడుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సంపాదించుకోవడంలో విఫలమై, మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పరచిన ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారం చేపట్టినప్పటి నుండి ఎమర్జెన్సీని తరచూ గుర్తు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు తెలియజెప్పడం, దేశం ఎదుర్కొంటున్న గ్రామీణ- వ్యవసాయ రంగాల సంక్షోభం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, నీట్ పరీక్షల నిర్వహణలో భారీ అక్రమాలు వంటి అంశాలపై దృష్టి సారింపకుండా తన ప్రభుత్వానికి ముప్పుగా బలం పెంచుకుంటున్న ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేసేందుకు ఎమర్జెన్సీని ఓ ఆయుధంగా వాడుకొంటున్నట్లు కనిపిస్తున్నది. రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి ఎమర్జెన్సీ అని, భారత రాజ్యాంగంపై అదో మచ్చలా మిగిలిపోయిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలిపారు. అంతకు రెండు రోజుల ముందు ఇందిరా గాంధీ హయాంలో దేశం లో ఎమర్జెన్సీ విధించి 50 ఏండ్లు అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. ఎమర్జెన్సీ విధించినవారికి ఇప్పుడు రాజ్యాంగంపై ప్రేమను వ్యక్తపరిచే హక్కులేదని ధ్వజమెత్తారు. ఆ మరుసటి రోజు లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి బాధ్యతలు చేపట్టగానే ఓం బిర్లా సైతం ఎమర్జెన్సీపై విరుచుకుపడ్డారు. నాటి అత్యవసర పరిస్థితి చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయంగా నిలిచిపోతుందని పేర్కొంటూ 1975లో విధించిన ఎమర్జెన్సీ నిర్ణయాన్ని లోక్‌సభ ఖండిస్తోందని చెప్పారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రాణాలు కోల్పోయిన వారి స్మృత్యర్థం రెండు నిమిషాల మౌనాన్ని ఆయన పాటించారు. పైగా, ఎమర్జెన్సీని ప్రస్తావించినందుకు స్పీకర్‌ను ప్రశంసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏదేమైనా ఎమర్జెన్సీని సమర్థించేవారు దేశంలో ఎవ్వరూ లేరన్నది స్పష్టం. ఎమర్జెన్సీని అమలు జరిపిన ఇందిరా గాంధీ స్వయంగా ఆ తర్వాత మరో వెయ్యేళ్ల వరకు దేశంలో ఎమర్జెన్సీ విధించడం సాధ్యం కాదంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ మనస్తత్వంతోనే ఉందని ప్రధాని రాజకీయపరమైన విమర్శలు గుప్పించారు. కానీ నేటి పాలనా వ్యవస్థలో దాదాపు అన్ని ప్రభుత్వాలు అటువంటి మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి. ముఖ్యంగా చట్టసభలు మొక్కుబడిగా మాత్రమే సమావేశాలు జరుపుతున్నాయి. స్వతంత్ర భారత చరిత్రలో సరైన చర్చలు లేకుండా కీలకమైన బిల్లులను ఆమోదింప చేసిన ఘనత 17వ లోక్‌సభకు దక్కుతుంది. 146 మంది ప్రతిపక్ష సభ్యులను గెంటివేసి, ఏకపక్షంగా సమావేశాలు జరిపి ఓం బిర్లా చరిత్ర సృష్టించారు. అటువంటి వారిని రెండోసారి తిరిగి స్పీకర్‌గా ఎన్నుకోవడం ద్వారా అధికార పక్షం ఎమర్జెన్సీ మనస్తత్వాన్ని ప్రదర్శించిందని వెల్లడి అవుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీని 'చీకటి అధ్యాయం'గా మార్చేది ఏమిటి? అనేక సమాధానాలు బాగా తెలిసినవే అయినప్పటికీ ఈ ప్రశ్నను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి కొత్త పార్లమెంటు తన పదవీకాలాన్ని ప్రారంభించిన సమయంలో యాదృచ్ఛికంగా, రాజకీయపరమైన కారణాలతో ఎమర్జెన్సీని అధికార పక్షం ప్రస్తావిస్తున్నా అటువంటి మనస్తత్వం ప్రజాస్వామ్య దేశాల మనుగడకు ప్రమాదకారిగా గుర్తించాలి. ఎమర్జెన్సీ సమయంలో 'ఒక వ్యక్తి చేతిలో 'అధికారం ఎలా కేంద్రీకృతమైందో గుర్తుచేసే ప్రయత్నం ఓం బిర్లా చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా బిజెపి 400 సీట్లు గెలుచుకుంటే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని అంటూ ప్రచారం చేసిన ప్రతిపక్షాలు రాజ్యాంగం ప్రతిని చేత పట్టుకొని ఎంపిలుగా ప్రమాణ స్వీకారం చేయడంతో, రాజ్యాంగం పట్ల వారి నిబద్ధతను కొట్టిపారేసే విధంగా బిజెపి ఎమర్జెన్సీని ప్రస్తావనకు తీసుకొచ్చి ఉండవచ్చు. అయితే ఎమర్జెన్సీ పాఠాలను కేవలం కాంగ్రెస్ మాత్రమే కాదు. అన్ని రాజకీయ పార్టీలు నేర్చుకోవాల్సి ఉంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలలో నేడు అంతర్గత ప్రజాస్వామ్యం కనిపించడం లేదు. ఒక కుటుంబం లేదా ఒకరిద్దరు వ్యక్తుల చుట్టూ దాదాపు అన్నిరాజకీయ పార్టీలు పని చేస్తున్నాయి. చివరకు పార్లమెంటరీ సంప్రదాయాలను సైతం గాలికి వదిలేస్తున్నారు. ఉదాహరణకు డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు బిజెపి విముఖంగా ఉండటంతో మొదటిసారిగా స్పీకర్ పదవికి లాంఛనంగా అయినా ఎన్నిక జరిగింది. స్పీకర్ ఎన్నిక మూజువాణి ఓటుతో జరిగినా, ఓట్ల లెక్కింపు వరకు వెళ్లకపోయినా అధికార, ప్రతిపక్షాల మధ్య పెరుగుతున్న దూరాన్ని వెల్లడిచేసింది. ప్రధాని నరేంద్ర మోడీ తన మొదటి ఐదేళ్లల్లో ఈ పదవిని తన మిత్రపక్షమైన ఎఐఎడిఎంకేకు కేటాయించగా, రెండో ఐదేళ్లలో అసలు ఎన్నికే జరపలేదు. ఇప్పుడు ప్రతిపక్షాలు పట్టుబడుతున్నా మరో మిత్రపక్షానికి ఇచ్చే ఆలోచనలు చేస్తున్నట్లు వినిపిస్తున్నది.

# 800 కిలోల నకిలీ విత్తనాలు పట్టివేత

- నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు : డీసీపీ కోటిరెడ్డి
- ఎస్ ఓ టి, శామీర్ పేట పోలీసులను అభినందించిన డిసిపి




**శామీర్ పేట, (గరుడ వార్త) :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఎంతటి వారి కైనా కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జోన్ డిసిపి ఎన్. కోటిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో పేట్ బషీరాబాద్ ఏ సి పి రాములుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి వివరాలను వెల్లడించారు.... విజయవాడ సూర్యాపేట మీదుగా మంచిర్యాలకు నకిలీ పత్తి విత్తనాలను డీసీఎం వాహనంలో తరలిస్తుండగా విశ్వాసనీయ సమాచారంతో మేడ్చల్ ఎస్ఓటి, శామీర్ పేట పోలీసులు సంయుక్తంగా రాజీవ్ రహదారి ఆరెంజ్ బోల్ చౌరస్తా వద్ద దాడి చేసి రూ. 20 లక్షల విలువచేసే 800 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. డీసీఎం వాహనంలో కూరగాయల కాళీ పెట్టెల కింద ఈ విత్తనాలను తరలిస్తున్నట్లు గుర్తించారు. మంచిర్యాల బెల్లంపల్లికి ఈ నిషేధిత నకిలీ విత్తనాలను తరలించి రైతులకు విక్రయిస్తారని చెప్పారు. డి సి ఎం డ్రైవర్ మల్లేష్ (32)ను అదుపులో ఒకటి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిసిపి చెప్పారు. వాహన యజమాని రాజు పరారీలో ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే రాజుని అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రాష్ట్రాన్ని నకిలీ విత్తన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు తరలిస్తున్న, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని నకిలీ విత్తన రహిత రాష్ట్రంగా మార్చేందుకు వ్యవసాయ శాఖ, పోలీస్ సిబ్బంది నిరంతరం సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఓ టి మేడ్చల్, శామీర్ పేట్ పోలీస్ లను సైబరాబాద్ సీపీ అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, మండల వ్యవసాయధికారి రమేష్, ఎస్సైలు, మునీందర్, అనిత, హారిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద
# ఘనంగా అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట, (గరుడ వార్తా) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. తూముకుంటకు చెందిన కాలం హర్షవర్ధన్ రావు అమ్మవారికి రవ్వ కేసరి సమర్పించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# గ్రామ, మండలాల అభివృద్ధిలో ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసిలు, జడ్పీ చైర్మన్ పాత్ర కూడా కీలకం

- సీనియర్ నాయకులు అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి





**శామీర్ పేట (గరుడ వార్త):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శరత్ చంద్రారెడ్డి పదవీకాలం ముగుస్తుండడంతో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా చైర్పర్సన్ ను శాలువాతో అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కమటం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి , జడ్పీ చైర్పర్సన్ పాత్ర కూడా కీలకమని అన్నారు. అదేవిధంగా శామీర్ పేట జడ్పీటీసీ అనిత లాలయ్యకు కూడా సన్మానం నిర్వహించారు. ఎందుకు మేడ్చల్ సర్వసభ్య సమావేశం వేదిక అయింది.

# భారీగా పెరిగిన కరెంట్ వినియోగం

**హైదరాబాద్, జూలై :** ఎండ వేడిమి కారణంగా ఎయిర్ కండిషనర్లు, కూలర్లు వంటి ఉపకరణాలను అధికంగా ఉపయోగించారు భారతీయులు. దీని వల్ల జూన్ నెలలో భారత విద్యుత్ వినియోగం దాదాపు 9 శాతం పెరిగి 152.38 బిలియన్ యూనిట్లకు (బీయూ) చేరుకుంది. అధికారిక గణాంకాల ప్రకారం 2023 జూన్‌లో విద్యుత్ వినియోగం 140.27 బిలియన్ యూనిట్లుగా ఉంది.ఒక రోజులో అత్యధిక సరఫరా (గరిష్ట విద్యుత్ డిమాండ్ తీర్చడం) 2024 జూన్‌లో 223.29 గిగావాట్ల నుండి 245.41 గిగావాట్లకు పెరిగింది. 2023 జూన్‌లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 224.10 గిగావాట్లుగా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 250.20 గిగావాట్లకు చేరుకుంది. అంతకుముందు 2023 సెప్టెంబర్‌లో 243.27 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. 2024 జూన్‌లో పగటిపూట 235 గిగావాట్లు, సాయంత్రం వేళల్లో 225 గిగావాట్లు విద్యుత్ డిమాండ్ ఉంటుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 260 గిగావాట్లకు చేరుకోవచ్చని మంత్రిత్వ శాఖ అనుకుంది. జూన్ నెలాఖరులో మండే ఎండలు, తేమ కారణంగా ప్రజలు ఎయిర్ కండీషనర్లు, కూలర్లు వంటి శీతలీకరణ పరికరాలను విపరీతంగా ఉపయోగించాల్సి వచ్చింది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు దేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరుగింది. రాబోయే రోజుల్లో



విద్యుత్ వినియోగం స్థిరంగా కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రాను రాను ఎయిర్ కండిషనర్ల వాడకం కూడా అనివార్యమవుతుందని వారు తెలిపారు. అయితే మరికొన్ని రోజుల్లో వానలు అతిగా పడే అవకాశం ఉంది. దీంతో ఎయిర్ కండీషనర్లు, కూలర్ల వాడకం తగ్గే అవకాశం ఉంది. రాబోయే 2-3 రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాజస్థాన్, పంజాబ్, హర్యానాలోని మిగిలిన ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం రానున్న మూడు రోజుల్లో రుతుపవనాలు దేశమంతా విస్తరించే అవకాశం ఉంది.

## ఇంకా ప్రజల వద్దే రూ.7581 కోట్లు



**ముంబై:** చెలామణి నుంచి తొలగించిన రూ.2000 నోట్లలో 97.87 శాతం తిరిగి బ్యాంకులకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. అయితే రూ.7,581 కోట్ల విలువైన నోట్లు ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ తన డేటాలో వెల్లడించింది. 2023 మే 19న చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోవాలని ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 డినామినేషన్ బ్యాంకు నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లు. జూన్ 28, 2024న వ్యాపారం ముగిసే సమయానికి రూ.7,581 కోట్లకు తగ్గిందిరూ.2000 నోట్లలో 97.87 శాతం జూన్ 28, 2024 నాటికి బ్యాంకులకు తిరిగి వచ్చినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో మార్పిడి సౌకర్యం అందుబాటులో ఉంది. మే 19, 2023 నుండి, రూ. 2000 బ్యాంకు నోట్లను మార్చుకునే సదుపాయం కూడా రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలి

- జార్ఖండ్ తరహా లో పింఛన్లు ఇవ్వాలి
- తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన

***మంథని:*** *తెలంగాణ కోసం పోరాడి తెలంగాణ సాధించుకునే క్రమంలో మాపై చాలా కేసులు నమోదయ్యాయి, ఎన్నోసార్లు జైల్లో కెళ్లినం మాలాంటి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఝార్ఖండ్ రాష్ట్రం తరహాలో తమకు పింఛన్లు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన సీనియర్ న్యాయవాది మాదాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనునిత్యం పోరాటాలు చేసి తెలంగాణ వచ్చేంతవరకు శ్రమించిన మా ఉద్యమకారులని మివల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించబోతుందని తెలంగాణ ఉద్యమకా కారులను తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రోత్సహించిన కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ కోసం అమరులైన 1500 మంది అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి పదవి అలంకరించిన తర్వాత మా తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా పక్కకు పెట్టేసి గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారిని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలని కుట్రలు చేసిన నాయకులకు కెసిఆర్ వారిని చేరదీసి అందలం లెక్కించి మంత్రులను చేసిన ఘనత కల్వకుంట చంద్రశేఖర్ కి దక్కుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగై పోతుందని రాజకీయ సర్వేలు చెప్పిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి మొగ్గుచూపిందని తెలంగాణ వస్తే అమరుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ప్రజలు బాగుపడతారని గుర్తించి తెలంగాణను ఇవ్వడం జరిగిందని వారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మా ఉద్యమకారులను గుర్తించి మాకు నివాస భూమి, ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు బస్సు ప్రయాణానికి బస్సు పాసులు అందించి ఆదుకోవాలని కోరారు. ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని వారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు తోకల మల్లేష్ చిదురాల మధుకర్ రెడ్డి ఎస్కే ముజీబ్, మిరియాల రామిరెడ్డి, దాసరి శంకర్, బొడ్డు వెంకటేశ్వర్లు ఎస్.కె చాంద్ భాషా లు పాల్గొన్నారు.*

## విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

**బేతంచర్ల:** దేశవ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 4 నా నిర్వహించే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణంలోని సి.పి.ఐ కార్యాలయంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి వ్యాపార సరుకుగా మార్చి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందరిని ద్రాక్షగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి విద్యా కోర్సులైన న్యాయవిద్య, వైద్యవిద్య వ్యవస్థలను సర్వ నాశనం చేసి నాణ్యత ప్రమాణాలు లేకుండా చేస్తున్నాయని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు మరోవైపు దేశవ్యాప్తంగా కుదిపేస్తున్న నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ భాస్కర్ లతోపాటుగా ముఖ్య నాయకులు మనోహర్, ఇస్సాకు, మధు కృష్ణ, సాయి, వెంకట సుభాష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

==============================

## పర్యావరణ క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

**కమాన్ పూర్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల జీ.ఎం. కార్యాలయాల ఉద్యోగులకు గత నెల 8వ తేదీన పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు మంగళవారం జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు, ఏ.పీ.ఏ. జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. తదుపరి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం తగ్గించాలన్న ఉద్దేశ్యంతో అవగాహన కల్పించడం కోసం కొంత మంది ఉద్యోగులకు జూట్ బ్యాగులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలనీ, దీనిపై మన తోటి వారికి అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకటరమణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి తోపాటు వివిధ విభాగధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

==============================

## నకిలీ ఎరువులు,విత్తనాలపై ఉక్కుపాదం

**గుంటూరు:** నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించే వారిని వదిలిపెట్టమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద ధరల పట్టికను ఉంచాలని చెప్పారు. మరోవైపు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరకు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో వ్యవసాయ సన్నద్ధతపై కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు.

==============================

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృత దేహం

**మేడ్చల్:** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి తోట ముత్యాలమ్మ ఆలయం పక్కన అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు 35 సంవత్సరాల వయస్సున్న ముస్లిం వ్యక్తి ఉదయం చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులుగా భావించినప్పటికీ మృతుని గురించి ఎలాంటి సమాచారం దొరకలేదు. అతిగా మద్యం సేవించి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. ఒంటిపై నడుము బలమైన బయటి దెబ్బ కనిపిస్తుంది.

==============================

## పంట కాలువల ఆధునీకరణకు 1.73 కోట్లు మంజూరు


**గుంటూరు:** గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పంట కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం 1. 73 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు.గుంటూరు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పంట కాలువలు పూడుకుపోయి రైతులు నీరందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. షార్ట్ టెండర్ తో నాణ్యమైన పనులు చేసి రైతులకు సకాలంలో సాగు నీరు అందించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రతిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్షించి ప్రాధాన్యతల వారీగా లక్ష్యాలు నిర్ణయిస్తామ ని,నెల రోజులలోపు నియోజకవర్గంలో చేపట్టాలనుకున్న పనులను గుర్తించామని చెప్పారు. గత ఐదేళ్ళలో ప్రభుత్వం కాల్వల గురించి పట్టించుకోలేదని, పూడిక తీత పనులకు గాను మొదటి క్యాబినెట్‌లోనే సీఎం ఆమోదించారని, నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు

==============================

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

**బద్వేలు:** బద్వేలు పట్టణంలోని కుమ్మరి కొట్టాల వద్ద సోమవారం రాత్రి టాటా ఏసి వాహనం ఢీ కొట్టడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలకృష్ణ 49 అక్కడికక్కడే మృతి చెందాడు స్థానిక సురేంద్ర నగర్ లో నివాసం ఉంటున్న బాలకృష్ణ రోడ్డు పక్కన నడిచి వెళ్తుండగా అతివేగంగా వచ్చిన వాహనం అతనిని ఢీ కొట్టింది దీంతో బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు కాగా బాలకృష్ణ పక్కనే ఉన్న బ్రహ్మంగారి మఠం మండలం పెద్దిరాజు పల్లె ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు ఇతని సొంత మండలం పోరుమామిళ్ల. ఈ ప్రమాదంపై బద్వేలు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు బాలకృష్ణకు భార్య ముగ్గురు బిడ్డలు ఉన్నట్లు సమాచారం.

# విశ్వవిద్యాలయ పితామహుడు...!



మారుమూల పల్లెలో జన్మించి, అంచెలంచలుగా పైకి ఎదుగుతూ, ఉన్నత చదువులు చదివి, విదేశాలలో విద్యనభ్యసించి, విద్యారంగంలో వినూత్న, విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిన మేధావి ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ప్రథమ వైస్ ఛాన్సలర్ గా, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్ర వ్యవస్థాపక డైరెక్టర్ గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా తన మేధో సంపత్తిని ధారబోసిన మహనీయుడు ఆయన. దూరవిద్య ప్రముఖులు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి, సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు" గా గుర్తింపు పొంది, జి.రాంరెడ్డిగా సుపరిచితులైన గడ్డం రాంరెడ్డి (డిసెంబరు 4, 1929 – జూలై 2, 1995) 1929 డిసెంబరు 4న కరీంనగర్ జిల్లా మైలారం గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రాజ నీతి శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొంది పి.హెచ్.డి. స్వీకరించారు. 1977 వరకు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1977 నుండి 1982 మధ్య కాలంలో వైస్ ఛాన్సలర్ గా పనిచేశారు. హైదరాబాదు లోని భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి, దక్షిణ ప్రాంతీయ కేంద్రానికి వ్యవస్థాపక డైరెక్టర్ గా సమాజ శాస్త్రంలో పలు ప్రయోగాలు చేసి సఫలీకృతులైనారు. 1980 దశాబ్దంలో దూరవిద్య వైపు దృష్టి మళ్ళించి, ప్రపంచ ప్రసిద్ధిచెందిన బ్రిటిష్ ఓపెన్ యూనివర్సిటీ గురించి నిశితంగా పరిశీలించి, దూర విద్యపై విశేషాధ్యయనం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరిక మేరకు సార్వత్రిక విశ్వ విద్యాలయం మన రాష్ట్రంలో ప్రారంభించే విషయంలో ఒక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆమోదించి 1982 లో దేశంలో మొట్ట మొదటగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఏర్పడింది. దీనికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంగా నామకరణం చేశారు. దీనికి మొదటి వైస్ ఛాన్సలర్ గా రాంరెడ్డి నియమితులైనారు. అయన చేస్తున్న కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1985లో ప్రారంభించిన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆయనను నియమించింది. అక్కడ రాంరెడ్డి తన. మేథో మధనంతో చేసిన కృషి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. తరువాత 1991లో భారత ప్రభుత్వం రాంరెడ్డిని కొత్త ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది. ప్రపంచంలోని ప్రముఖ సార్వత్రిక విశ్వ విద్యాలయాలను పరిశీలించి సార్వత్రిక వ్యవస్థకు ఒక చక్కని నమూనా తయారు చేసి తొలిసారిగా ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఆ నమూనా పలు దేశాలలో సార్వత్రిక విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసుకోడానికి తోడ్పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ మొదటి సార్వత్రిక విశ్వ విద్యాలయానికి రాంరెడ్డి సలహాదారుగా నియమించు కోవడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్ లోను, భారతదేశం లోను రాంరెడ్డి కి కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని దూరవిద్యా విభాగానికి ఆయన పేరు పెట్టారు. రారెడ్డికి 1994లో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం ప్రదానం చేశారు. ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించడం సాధారణం. కానీ దేశంలోని ఎంతో మందికి ఆ విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం అసాధారణం. దేశ ఆర్థిక సామాజిక సమగ్రాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని నిర్దేశిస్తూ మారుమూల గ్రామాల ప్రజలు సైతం దూర విద్య ద్వా రా విద్యను పొందవచ్చని నిరూపించారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుక వచ్చిన రాంరెడ్డి నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు. స్నేహ పూర్వక పరిపాలన అధ్యక్షునిగా ఉప కులపతులకు ఆదర్శప్రాయులైనారు. ఉన్నత విద్యలో, ప్రధానంగా దూరవిద్యకు ఊతమిచ్చి, నేడు సర్వత్రా దూర విద్య అందుబాటు లోకి రావడానికి కారణభూతులైన దూర విద్య పితామహులు రాంరెడ్డి లండన్ లో జూలై 2, 1995లో మరణించారు.

## అంతరించిపోతున్న ఆరుద్రాలు!



దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా, తమకు శుభ సూచకంగా రైతులు భావించే, ఆరుద్ర పురుగులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి.. ఆరుద్ర నక్షత్రములలో ఆరవది. రాశి చక్రములలో, "ఆరుద్ర" నక్షత్రం యొక్క నాలుగు పాదములు, "మిధున (జెమిని) రాశికి చెందుతాయి. వ్యవసాయ పనులు ప్రారంభించ దానికి, "ఆరుద్ర కార్తె" అనుకూలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. ఇది మొఖమల్ బట్టను చుట్టుకున్నట్లుగా ఉండి, ఎర్రగా బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఏడాదికి ఒకసారి మాత్రమే ప్రత్యక్షమౌతుంది. "ఇట్టే వచ్చి, అట్టే మాయమౌతావు, ఆరుద్ర పురుగుకు మల్లే." అని తెలుగు నాట, ఒక జాతీయము మిగుల ప్రాచుర్యములో ఉంది. ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల "పట్టు పురుగు" అనీ, "చందమామ పురుగు " అనీ, "లేడీ బర్డ్" అనీ, "ఇంద్రగోప పురుగు" అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లను కలిగి ఉన్న ఈ పురుగు చూడటానికి అరంగుళం సైజులో ఉండి, ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే – అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కొన్నిచోట్ల ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో, విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. బీడువారిన నేలపై తొలకరి జల్లులు పడగానే, బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వస్తాయి. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ, రైతన్నలు వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది. వీటిని ఏ రైతు చంపడు, ఎవ్వరినీ చంపనీయడు... వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని "ఆరుద్ర పురుగు " అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు "శుభసూచకం"గా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. గ్రామాల్లో ఈ పురుగులు కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఆరుద్ర పురుగుల దర్శనంతో, ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఇసుక నేలల్లో, బొరియలు చేసుకుంటూ, అందులోనే జీవిస్తూ, తొలకరి వర్షాలకి బయటకి వస్తాయి. ఇవి నేలలోని సూక్ష్మ క్రిముల్ని పట్టి తింటూ, రైతులకి మేలు చేస్తాయి. ఇవి అలా బయటకి వచ్చినప్పుడు వర్షానికి. తడిసిన నల్లని భూమి మీద, ఆకుపచ్చని గీతల్లాంటి గడ్డి మీద ఎర్రని చుక్కలు అద్దినట్లుగా కనిపిస్తాయి. ఆ దృశ్యం ఎంతో హృద్యముగా ఉంటుంది. ఇవి మృదువుగా వుండి ముట్టుకుంటే వెల్వెట్ వస్త్రంలా మెత్తగా అనిపిస్తాయి. చూడగానే పట్టుకోవాలని అనిపించెంతగా, ముద్దుగా అందంగా కదిలే బొమ్మల్లా ఉంటాయి. పురుగులంటే భయపడే చిన్న పిల్లలు సైతం ఈ ఆరుద్ర పురుగుల్ని పట్టుకుంటారు. ముట్టుకుంటే చాలు అవి ముడుచు కుంటాయి. కొంత సేపటికి, ఏ కదలికా లేకుండా ఉంటే మెల్లగా నడవడం మొదలు పెడతాయి. అయితే ఆరుద్ర పురుగులు నెమ్మదిగా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. పొలాల్లో మితిమీరిన క్రిమిసంహారక మందులు వాడకం దీనికి ముఖ్య కారణం. ఈమధ్య కాలంలో మరో ప్రమాదకరమైన ధోరణి ఛత్తీస్ గడ్ మరియు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్నది. ఈ పురుగుల్ని కిలోల లెక్కన కొనే ఏజెంట్లు బయలు దేరారు. వీటి నుంచి సేకరించే నూనెను పక్షవాతం రోగులకు వాడే తైలం లోనూ, లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆయుర్వేద మందుల తయారీలోనూ వాడుతున్నారని చెపుతారు.

## అంతరిక్షంలో ఎగిరే వస్తువులు...!



అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టివీ సీరియల్స్‌ను మనం బహు ఉత్సుకతతో చూస్తూనే ఉన్నాం. అంతరిక్షంలో మానవుడితో సంబంధం లేని గ్రహాంతర వాసులకు చెందిన 'ఫ్లైయింగ్ సాసర్స్ లేదా డిస్క్'లను చూశామని చెప్పుకునే వ్యక్తుల గూర్చి మనం విన్నాం, చదివాం. ఇలాంటి 'గుర్తించబడని ఎగిరే వస్తువులు లేదా అన్ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్, యుయఫ్ఓ' ఉనికి, ఆధారాల, ఆకారాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 02 జూలై రోజున 'వరల్డ్ అన్ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్ (యుయఫ్ఓ) డే'గా నిర్వహించుట జరుగుతుంది. భూమికి, మానవాళికి తెలియని గ్రహాంతర వాసులు ప్రయోగించిన అంతరిక్ష నౌకల ఉనికి గూర్చిన చర్చలు పలు మార్లు వింటున్నాం, చర్చించుకుంటున్నాం. యుయఫ్ఓల గూర్చి నిర్వివాదమైన సాక్ష్యాలు ఉన్నాయని ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా జరగాల్సి ఉంది. అమెరికాలో 24 జూన్ 1947న 'కెన్నెత్ ఆర్నాల్డ్' ఏయిర్ క్రాఫ్ట్‌లో గగన వీధుల్లో తిరుగుతున్నపుడు తొలిసారి 'యుయఫ్ఓ'లను చూశానని తెలియజేయడం జరిగింది. 1977 వరకు ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్ల జనులు యుయఫ్ఓలను చూసి ఉన్నారని కెన్నెత్ తెలియజేశారు. న్యూ మెక్సికో సమీపాన 02 జూలై 1947న 'రూజ్వెల్ యుయఫ్ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్' జరిగిందని చరిత్ర చెబుతున్నది. ఇలాంటి ఫ్లైయింగ్ డిస్క్‌లను గ్రహాంతర వాసులు ప్రయోగించి ఉండవచ్చనే భావనను ప్రచారం చేసే వారు కూడా ఉన్నారు. ఏప్రిల్ 2020లో అమెరికన్ రక్షణశాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని అంతరిక్షంలో ఎగిరే వస్తువుల గూర్చిన వీడియోల్లో కొన్ని ఆసక్తికర విషయాలు బయట పడ్డాయి. ఇలాంటి ఉత్సుకతను రేకెత్తించే ఫ్లైయింగ్ సాసర్స్ పట్ల పూర్తి అవగాహన కల్పించే ఉద్దేశంతో "ప్రపంచ యుయఫ్ఓ దినం" జరుపుకుంటూ సమావేశాలు, టెలిస్కోప్‌తో అంతరిక్ష దర్శనం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు, డాక్యుమెంటరీలు చూడడం, చర్చించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. గ్రహాంతర యుయఫ్ఓల గూర్చిన చర్చలు వ్యోమగాముల దృష్టిని ఆకర్షించుట కూడా జరుగుతున్నది. ఇతర గ్రహాల్లో నివసిస్తున్న గ్రహాంతర వాసులు యూఎఫ్ఓలను ప్రయోగించి ఉండవచ్చని కొందరు శాస్త్రజ్ఞులు కూడా అభిప్రాయ పడుతున్నారు. యుయఫ్ఓల ఉనికిని ఖచ్చితమైన ఆధారాలతో రుజువు చేసిన వారు ఇప్పటికీ లేక పోవడం ఆశ్చర్యకరమే. అవి ఉన్నాయనేది ఒక భావన మాత్రమే అనే వారు కూడా ఉన్నారు. "ఏలియన్", "ఈటి", "మెన్ ఇన్ బ్లాక్", "ది థింగ్" లాంటి సినిమాలను చూస్తే యుయఫ్ఓల గూర్చిన కొంత సమాచారం దొరుకుతుంది. ఇలాంటి గ్రహాంతర ఎగిరే వస్తువులు లేదా ఫ్లైయింగ్ సాసర్స్ పట్ల ప్రజల్లో సాధికార అవగాహన కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలు, శాస్త్రజ్ఞులు, మేధావుల మీదనే ఉందని గుర్తుంచుకోవాలి.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో ఏ అభ్యర్థికీ మెజారిటీ రాని వైనం




టెహరాన్ : ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో రికార్డు స్థాయిలో తక్కువ శాతం పోలింగ్ నమోదు కావడం, ఏ అభ్యర్థి మెజారిటీ సాధించని పరిస్థితి నెలకొనడంతో జులై 5న రెండో రౌండ్ ఎన్నికలు జరగనున్నాయి. 6.1కోట్ల మందికి పైగా అర్హులైన ఓటర్లు వుండగా, కేవలం 40శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని హోం శాఖ వర్గాలు శనివారం తెలిపాయి. 1979 విప్లవం అనంతరం అధ్యక్ష ఎన్నికల్లో ఇంత తక్కువ స్థాయిలో పోలింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి కాగా, రెండో రౌండ్ అధ్యక్ష ఎన్నిక జరగడం కూడా రెండోసారి మాత్రమే. మధ్యేమార్గవాది పెజెషికాన్‌కు 100.41 లక్షల ఓట్లు రాగా. అణు చర్చల మాజీ ప్రతినిధి సయీద్ జలీల్‌కు 90.47లక్షల ఓట్లు లభించాయి. పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఘలిబఫ్‌కు 30.38లక్షలు, కన్జర్వేటివ్ ఇస్లామిక్ నేత ముస్తఫాకు 2,06,397ఓట్లు వచ్చాయి. దాంతో వారు పోటీ నుండి వైదొలగారు. మరో ఇద్దరు అభ్యర్థులు కూడా పోటీ నుండి తొలగారు. ఈ పరిస్థితుల్లో రెండో రౌండ్‌లో జలీల్‌కు ఓటు వేయాల్సిందిగా వీరందరూ వారి మద్దతుదారులకు పిలుపిచ్చారు. మే 19న హెలికాప్టర్ ప్రమాదంలో అధ్యక్షుడు ఇబ్రహీం రైసి మరణించడంతో ఈ ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైంది.

## ఆసుపత్రిలో చేరిన బాలీవుడ్ సీనియర్ నటుడు శత్రుఘ్నసిన్హా



**ముంబయి :** బాలీవుడ్ సీనియర్ నటుడు, టీఎంసీ పార్లమెంటు సభ్యుడు శత్రుఘ్నసిన్హా (77) తీవ్రజ్వరంతో ముంబయిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరినట్లు ఆయన కుమారుడు లవ్ సిన్హా ఆదివారం వెల్లడించారు. ఆయనను ఆసుపత్రికి ఎప్పుడు తీసుకువెళ్లారనేది సష్టత లేదు. "నాన్నకు తీవ్రజ్వరంగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకువెళ్లాం. అలాగే సాధారణంగా చేయించే అన్ని వైద్యపరీక్షలు చేయిస్తున్నాం" అని లవ్ సిన్హా చెప్పారు. జూన్ నెల మొదటివారం వెల్లడైన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో పశ్చిమబెంగాల్‌లోని ఆసన్‌సోల్ నియోజకవర్గం నుంచి సిన్హా విజయం సాధించారు. 1969లో సినీరంగ ప్రవేశం చేసిన శత్రుఘ్నసిన్హా 'మేరే అప్నే', 'కాళీచరణ్', 'విశ్వనాథ్', 'కాలాపత్థర్', 'దోస్తానా' వంటి చిత్రాలతో స్టార్ నటుడిగా ఎదిగారు. వారం రోజుల కిందటే ఆయన కుమార్తె, బాలీవుడ్ కథానాయిక సోనాక్షీసిన్హా వివాహం సహనటుడైన జహీర్ ఇక్బాల్‌తో జరిగింది. ఈ కార్యక్రమాలతో జూన్ నెలంతా శత్రుఘ్నసిన్హా బిజీగా గడిపారు. ఆయనకు చిన్నపాటి శస్త్రచికిత్స జరిగిందన్న కథనాలను లవ్ ఖండించారు. శత్రుఘ్నసిన్హా చికిత్స పొందుతున్న ఆసుపత్రికి నూతన వధూవరులు సోనాక్షి, జహీర్ వచ్చి వెళ్లారు.

## ఫ్రాన్స్ వివాహ వేడుకలో కాల్పులు..!



ఒక వివాహ వేడుకలో పలువురు దుండగులు కాల్పులు జరపడంతో ఒకరు మృతి చెందగా, ఐదుగురికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన ఫ్రాన్స్‌లోని ఈశాన్య నగరమైన థియోన్‌విల్లేలో ఆదివారం ఉదయం 1.15 గంటల సమయంలో జరిగినట్లు తెలుస్తుంది. వివాహ సమయంలో దాదాపు వంద మంది వరకు అక్కడ ఉన్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది సిగరేట్ కాల్చడానికి రిసెప్షన్ హాల్ ముందు నిలబడి ఉన్న సమయంలో ఒక కారులో వచ్చిన మాస్కులు ధరించి ఉన్న ముగ్గురు వ్యక్తులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో వివాహ వేడుకలో తీవ్ర అలజడి రేగింది. కాల్పులు జరిపిన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆకస్మాత్తుగా జరిగిన ఘటనతో అందరూ ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. ఈ కాల్పుల్లో తీవ్ర గాయాలై ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురికి ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. అయితే ఈ దాడి ఎవరు, ఎందుకు చేశారనేది మాత్రం ఇంకా తెలియరాలేదు.

కానీ మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన గొడవల కారణంగా ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులు తీసుకొచ్చిన కారు వివరాలు కూడా స్పష్టంగా లేవు. ఈ వివాహ వేడుకను లక్ష్యంగా చేసుకుని, వారు ఈ కాల్పులకు పాల్పడలేదని, పెళ్లికి హాజరైన కొంతమంది లక్ష్యంగా నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన దర్యాప్తు జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కొంతమంది సిగరేట్ కాల్చడానికి రిసెప్షన్ హాల్ ముందు నిలబడి ఉన్న సమయంలో ఒక కారులో వచ్చిన మాస్కులు ధరించి ఉన్న ముగ్గురు వ్యక్తులు వారిపై కాల్పులు జరిపారు.

## మోడీ ఇలాకాలో పేపర్ లీకేజీల బాగోతం!




న్యూఢిల్లీ : పేపర్ లీకేజీల కారణంగా పరీక్షలు రద్దు కావడమే కాదు. లక్షలాది మంది అభ్యర్థుల ఆశలు ఆవిరవుతున్నాయి. గత ఐదేళ్ల కాలంలో పేపర్ లీకేజీలతో పదిహేను రాష్ట్రాలలో 41 నియామక పరీక్షలు రద్దయ్యాయి. ఫలితంగా సుమారు 1.4 కోట్ల మంది ఉద్యోగార్థులు తీవ్రమైన నిరాశానిస్పృహలకు గురయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో, బిజెపి ప్రభుత్వ ఏలుబడిలో అనేక ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి. పేపర్ లీకేజీ కుంభకోణం కారణంగా మోడీ సన్నిహితుడు, గుజరాత్ సెకండరీ సర్వీస్ సెలక్షన్ బోర్డు ఛైర్మన్ అశిత్ ఓరా తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ లీకేజి బాగోతంలో ఓ ప్రింటింగ్ ప్రెస్ ప్రమేయం ఉన్నదని వార్తలు వచ్చాయి. ఈ ప్రెస్‌లోనే గతంలో మోడీ రాసిన ఓ పుస్తకాన్ని అచ్చు వేశారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లోనే కాదు%% బిజెపి మోడల్ రాష్ట్రమైన గుజరాత్‌లోనూ పరిస్థితి దారుణంగా ఉంది. ఆ రాష్ట్రంలో జరిగిన ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో భారీ కుంభకోణాలే వెలుగు చూశాయి. నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టేందుకు గత సంవత్సరం ఫిబ్రవరిలో గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో ఓ బిల్లును ఆమోదించింది. రాష్ట్రంలో గత 11 సంవత్సరాల్లో 11 పేపర్ లీకేజీ కేసులు నమోదయ్యాయని, 201 మంది నిందితులపై కేసులు నమోదు చేశామని, 10 కేసుల్లో చార్జిషీట్లు కూడా దాఖలయ్యాయని బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా హోం మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీ మూలాలు బాగా వేళ్లూనుకుపోయాయని, వాటికి బిజెపి పాలనతో సంబంధం ఉన్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన పరీక్షలన్నింటినీ గుజరాత్ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (జిఎస్ఎస్ఎస్‌బి) నిర్వహిస్తుంది. అనేక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను అహ్మదాబాద్‌లోని సూర్యా ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లోనే ముద్రించారు. అక్కడి నుండే ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి.

## వీలునామా మార్చిన వారెన్ బఫెట్....!

బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్ తన వీలునామాలో మార్పులు చేశారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బఫెట్ బిల్ గేట్స్ ఫౌండేషన్ కు భూరి విరాళాలు ఇస్తున్నారు. అయితే, తాను చనిపోయాక అది ఉండదని చెప్పారు. ఇటీవల కూడా కోట్ల రూపాయల విలువైన షేర్లను బిల్ గేట్స్ ఫౌండేషన్ కు ఆయన కేటాయించారు. కాకపోతే, మార్చిన వీలునామా ప్రకారం.. తన మరణం తర్వాత అవి తన ముగ్గురు కుమారులకు దక్కనున్నట్లు తెలిపారు. "నా మరణం తర్వాత బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌కు విరాళాలు అందవు.

నా పిల్లలకే ఆ డబ్బులు దక్కుతాయి. వాటిని వినియోగించే సామర్థ్యం ఉందని నమ్ముతున్నా" అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే తన ముగ్గురు కుమారులు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు.



## అసోంలో మార్క్‌షీట్ స్కామ్



న్యూఢిల్లీ : నీట్ స్కామ్ మరువక ముందే అస్సాంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో మరో స్కాం వెలుగుచూసింది. గౌహతి యూనివర్సిటీలో విద్యార్థుల పరీక్ష పేపర్లలో మార్కులను మార్పు చేసి, ఎక్కువ మార్కులు నమోదు చేస్తూ.. పెద్దమొత్తంలో నగదు గుంజుతున్నారని వెల్లడైంది. ఒక పేపరులో మార్కులు పెంచడానికి రూ.16 వేలు, ఒక సెమిస్టర్‌లోని అన్ని పేపర్లలో మార్కులు మార్పు చేసేందుకు లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ స్కామ్‌లో ఇప్పటివరకూ ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు సహా పదిమందిని అరెస్టు చేసినట్లు సిఐడి, అస్సాం పోలీసులు ఆదివారం తెలిపారు. యూనివర్శిటీలోని వివిధ విభాగాలకు చెందిన కొందరు ఉద్యోగులు ఈ మోసాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు చెప్పారు. యూనివర్శిటీలో ఏజెంట్లను పెట్టారని, వారు విద్యార్థులతో మాట్లాడతారని, ఎక్కువ మార్కులకు ఎక్కువ ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారని వివరించారు. బార్‌పేటలో ఆరు కేసులు వెలుగు చూశాయని, అదే ప్రాంతానికి చెందిన కృష్ణమూర్తి ప్రధాన నిందితుడిని, అతనిని అరెస్టు చేశామని పోలీసులు చెప్పారు. గౌహతి విశ్వవిద్యాలయం ఇంటిగ్రేటెడ్ యూనివర్శిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐయుఎంఎస్)ని థర్డ్‌పార్టీకి ఆపరేటర్‌కి అవుట్ సోర్స్ కింద ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐటిఐ లిమిటెడ్ అనేది డేటా ఎంట్రీ బాధ్యత వహించే కేంద్ర ప్రభుత్వ సంస్థ అని, ట్యాంపరింగ్ జరిగినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తాజాగా అరెస్టు చేసిన పదో నిందితుడు అడ్వకేట్ అని, అతనిని ఇంటరాగేట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బార్బడోస్‌లోనే చిక్కుకున్న టీమిండియా




టీ20 వరల్డ్‌కప్ గెలుపు జోష్ లో ఉన్న టీమిండియాకు తుఫాను కష్టాలు వచ్చిపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ కు వేదిక అయిన బార్బడోస్ లోనే భారత జట్టు ఇరుక్కుపోయింది. అట్లాంటిక్‌లో ఉద్భవించిన 'బెరిల్' తుఫాను కారణంగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. అంతేకాకుండా, తుఫాను తీవ్రతరం అవ్వడంతో బార్బడోస్ ఎయిర్ పోర్టుని కూడా మూసివేశారు. దీంతో, టీమిండియా బార్బడోస్‌లోనే ఉండిపోయింది. కాబట్టి బార్బడోస్ విమానాశ్రయం మూసివేయబడింది. ప్రస్తుతం అక్కడ కర్ఫ్యూ లాంటి పరిస్థితి ఏర్పడింది. బయటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు తెలిపారు. తుఫాను తగ్గి.. పరిస్థితి సద్దుమణిగితే టీమిండియా స్వదేశానికి రానుంది. బార్బడోస్‌లో భారత బృందం హిల్టన్‌లో బస చేస్తుంది. షెడ్యూల్ ప్రకారం టీమిండియా జులై 1 ఉదయం 11 గంటలకంతా భారత్‌లో ల్యాండ్ కావల్సి ఉండింది. భారత రూట్ మ్యాప్ బార్బడోస్ నుంచి న్యూయార్క్‌కు.. న్యూయార్క్ నుంచి దుబాయ్‌కు.. అక్కడి నుంచి ఢిల్లీకి చేరుకునేలా ఉండింది. అయితే బెరిల్ తుఫాను టీమిండియా రిటర్న్ ప్లాన్స్ దెబ్బతీసింది. ఇదిలా ఉంటే, భారత ఆటగాళ్లు టీమిండియాకు రాగానే.. ఘనస్వాగతం పలకాలని ఎదురుచూస్తున్నారు. భారత ప్రభుత్వం సైతం వరల్డ్‌కప్ హీరోలను ఘనంగా స్వాగతం పలకాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది.

కాబట్టి బార్బడోస్ విమానాశ్రయం మూసివేయబడింది. ప్రస్తుతం అక్కడ కర్ఫ్యూ లాంటి పరిస్థితి ఏర్పడింది. బయటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు తెలిపారు. తుఫాను తగ్గి.. పరిస్థితి సద్దుమణిగితే టీమిండియా స్వదేశానికి రానుంది.

## రేషన్ కార్డులను తగ్గింపు సాధ్యమా...!


అర్హులందరికీ రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని, అలాగే అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని ఇటీవల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కానీ రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు కూడా రేషన్ కార్డే ఆధారమవుతుంది కాబట్టి రేషన్ కార్డులను ఎంత తక్కువగా తొలగించినా సరే అది ప్రభుత్వ వ్యతిరేకతను పెంచుతుంది. కాబట్టి అనర్హత పేరుతో ఎన్నికార్డులను తొలగించాలో నిర్ణయించడం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తి మీద సామే అవుతుంది. అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ఆ మాత్రం ధైర్యం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం సైతం దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదు లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది. ఆరు గ్యారెంటీలైనా.. లేదా ఆరోగ్యశ్రీ లాంటి ఏ ఇతర సంక్షేమ పథకాలైనా వాటి ద్వారా లబ్ధి పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఆహార భద్రత కార్డులు కేవలం రేషన్ కోసమేనని చాలా సార్లు ప్రకటించినా.. ప్రతి పథకానికి రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకున్నది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబమని నిరూపించేందుకు రేషన్ కార్డే ట్రంప్ కార్డ్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మిలోని గ్యాస్ సిలిండర్ స్కీమ్స్‌కు రేషన్ కార్డు తప్పనిసరిగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి స్కీమ్స్ ప్రయోజనాలు సైతం రేషన్ కార్డు ఉంటేనే అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కూడా రేషన్‌కార్డు ఉన్నవారికే అందుతున్నాయి. దీంతో పాటు స్థానిక ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం మంజూరు కూడా అధికారులు రేషన్‌కార్డు అడుగుతున్నారు. దీంతో రేషన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రజలకు అర్థమైంది. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం '360 డిగ్రీస్' అనే సాఫ్ట్ వేర్‌ను తయారు చేయించింది. ఎన్ఐసీ, ఐటీ తదితర శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌లో ఆదాయపు పన్ను చెల్లించే వారు, ఉద్యోగులు.. ఇలా పౌరులకు సంబంధించి వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పొందుపరచింది. దీని ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆధార్ నంబర్ల ద్వారా జల్లెడ పట్టింది. ఒకవేళ ఈ సాఫ్ట్‌వేర్‌లో దరఖాస్తుదారుడి సమాచారం దొరికితే సదరు అప్లికేషన్‌ను తిరస్కరించాలని భావించింది. లేకపోతే సదరు దరఖాస్తును సంబంధిత జిల్లా అధికారులకు పంపేందుకు సిద్ధమైంది. అయితే ఎంతో మంది అర్హుల దరఖాస్తులు సైతం ఈ సాఫ్ట్‌వేర్ వల్ల రిజెక్ట్ అయ్యాయని విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ముందుకు సాగించలేదు. గత ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులను చాలా మంది తీసుకోవడం లేదని గుర్తించింది. చాలా మంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడానికే మాత్రమే రేషన్ కార్డులను తీసుకున్నారని తేల్చింది. అందుకే ఈ ప్రభుత్వం అనర్హులని తొలగించింది. కేవలం ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకు పైగా కార్డులను రద్దు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 90 లక్షల కార్డుల్లో ఇరవై శాతానికి పైగా అనర్హుల చేతుల్లోనే ఉన్నాయనే చర్చ ఉంది. కార్లు, పెద్దపెద్ద బంగ్లాలు కలిగి ఉండి నెలకు లక్షల రూపాయలు అద్దెల రూపంలో తీసుకుంటున్న వారు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్న వారు సైతం రేషన్ కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్నారు. కోట్లాది రూపాయల ఇండ్లలో ఉంటూ గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి స్కీమ్స్‌ను తీసుకుంటున్నారు. అదే సమయంలో కాంట్రాక్టు, ప్రైవేటు ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల వల్ల రేషన్ కార్డ్ పొందలేక అనేక రకాల స్కీమ్స్‌కు దూరమవుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు రూపొందించి రేషన్ కార్డులు మంజూరు చేస్తేనే అర్హులకు లాభం జరిగే అవకాశముంది. ఇందుకోసం ముందుగా 'బీపీఎల్' ప్రమాణాలను మార్చాల్సిన అవసరముంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ. లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో ఏడాదికి రూ. రెండు లక్షల లోపు ఆదాయం ఉన్న వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిగా ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఈ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.5 లక్షలుగా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎల్లో ప్లేట్ కార్లను మినహాయించి వైట్ ప్లేట్ కార్లు కలిగిన వారు, నివాస యోగ్యానికి అదనంగా ఉన్న స్థలాల్లో షట్టర్లు, మడిగీలు వేసి అద్దెలు పొందుతున్న వారు, రూ. 7 లక్షలకు పైగా సంపాదిస్తూ ఐటీ కడుతున్న వారు, ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ 7 లక్షలకు పైగా సంపాదిస్తున్న వారి వద్ద రేషన్ కార్డులు ఉంటే వాటిని రద్దు చేసి.. అర్హులకు అందిస్తే బాగుంటుంది. గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపజేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా అనేది అనుమానంగా ఉంది.

# ఆ పని చేసే ముందు అరటి పండు తినండి....!



రోజూ ఉదయాన్నే వ్యాయామం చేయడం అనారోగ్యానికి దూరంగా ఉంచుతుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. అయితే మార్నింగ్ ఎక్సర్ సైజ్ చేసే ముందు ఏమైనా తినొచ్చా లేదా? ఒకవేళ తింటే ఏం తీసుకోవాలి ? అనే సందేహాలు చాలా మందిలో తలెత్తుతాయి. వీటికి సమాధనమిస్తున్న నిపుణులు.. అరటి పండు బెస్ట్ ఆప్షన్ అని సూచిస్తున్నారు. ఎందుకో వివరణ కూడా ఇచ్చారు. 1. సమృద్ధమైన కార్బోహైడ్రేట్స్: ఫుడ్ క్వాలిటీ అండ్ సేఫ్టీ జర్నల్‌లో ప్రచురించబడిన 2018 అధ్యయనం ప్రకారం, అరటిపండ్లు కార్బోహైడ్రేట్ల గొప్ప మూలం. మీ శరీరానికి శక్తిని అందించేందుకు గ్లూకోజ్‌గా విచ్ఛిన్నమవుతుంది. వ్యాయామం చేసే సమయంలో నిరంతరం శక్తిని అందిస్తుంది. 2. పొటాషియం అధికం: అరటిపండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. కండరాల పనితీరు, నరాల ప్రేరణలలో కీలక పాత్ర పోషిస్తుంది. అడ్వాన్సెస్ ఇన్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురించబడిన 2012 అధ్యయనం ప్రకారం... వ్యాయామం చేసే సమయంలో చెమట ద్వారా పోగొట్టుకున్న పొటాషియంను తిరిగి పొందడం వల్ల కండరాల తిమ్మిర్లు, అలసటను నివారించవచ్చు. 3. సులభంగా జీర్ణం: ఇతర ప్రీ-వర్కౌట్ స్నాక్స్ కంటే అరటిపండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వ్యాయామం చేస్తున్నప్పుడు కడుపులో ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెల్ప్ చేస్తుంది. 4. కండరాల పునరుద్ధరణ: ప్లోస్ వన్ జర్నల్‌లో ప్రచురించబడిన 2018 అధ్యయనం ప్రకారం అరటిపండ్లు వ్యాయామం తర్వాత కండరాలను పునరుద్ధరించడంలో సహాయపడుతాయి. కార్బోహైడ్రేట్లు, పొటాషియం కలయిక వల్ల ఇది సాధ్యమవుతుంది. విటమిన్ B6 (పిరిడాక్సిన్) కలిగిన అరటి పండు.. వ్యాయామం తర్వాత లీన్ కండరాలను పునర్నిర్మించడానికి అవసరమని చెప్తున్నారు నిపుణులు. 5 . నిర్జలీకరణ నివారణ: అరటిపండులో ఉండే ఫైబర్ మీ వ్యాయామం సమయంలో నెమ్మదిగా, స్థిరమైన శక్తిని విడుదల చేయడంలో సహాయపడుతుంది. అదనంగా ఎలక్ట్రోలైట్‌లతో నిండిపోయిన పండు.. శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రిస్తుంది. చెమట ద్వారా బయటకు వెళ్ళే ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి నింపడం ద్వారా బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలసట వ్యవధిని 10–15 శాతం తగ్గిస్తుంది.

# యవ్వనంలో జుట్టు నెరిస్తే రోగాలు తప్పవు......!




వామ్మో!యవ్వనంలో జుట్టు నెరిస్తే ఈ భయంకర రోగాలు తప్పవట? చిన్న తనంలో తెల్ల జుట్టు సమస్య బారిన పడినవారు దీర్ఘకాలంలో ఖచ్చితంగా పలు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు ఉన్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. తెల్ల జుట్టును సాధారణ కాస్మోటిక్ అంశంగా నిర్లక్ష్యం చేయొద్దని ఆరోగ్య పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. జుట్టు తెల్లబడటం అనేది ఖచ్చితంగా హృద్రోగానికి సంకేతంగా భావించాలని చెబుతున్నారు. ఇదేదో ఆషామాషీగా చెబుతోన్న విషయం కాదట. పరిశోధనలు నిర్వహించిన తరువాత ఈ వివరాలను వెల్లడించారు. ఈ రోజుల్లో సరిగ్గా పాతికేళ్లు కూడా నిండని వారు తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ప్రస్తుతం ఇది చిన్న విషయంగానే భావించినా కానీ భవిష్యత్తులో ఇలా చిన్న వయస్సులోనే తెల్ల జుట్టు రావడం వల్ల ఖచ్చితంగా పలు తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తెల్ల జుట్టుతో ఇబ్బందిపడే వారిలో ఎక్కువ మందికి అధికరక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ ఉన్నట్లు ఆరోగ్య నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలిది. అయితే జుట్టు నల్లగా ఉన్నవారిలో ఈ సమస్యలు తక్కువగా ఉన్నట్లు ఆరోగ్య నిపుణులు గుర్తించారు. అయితే తెల్ల జుట్టు ఉన్న వాళ్లకు కొలెస్ట్రాల్ పెరగడం, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాబట్టి తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది వడేవారు ఖచ్చితంగా కొలెస్ట్రాల్ వరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈజిప్ట్‌లోని కైరో యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయనంలో భాగంగా సుమారు 600 మందిపై పరిశోధనలు నిర్వహించిన తరువాత ఈ వివరాలను తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా వారి ఆరోగ్యం, జుట్టు రంగు ఆధారంగా పరిశీలించారు. అందరూ కూడా ఒకే రకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. దాదాపు పదేళ్ల పాటు వీరిపై అధ్యయనం చేపట్టడం జరిగింది.

## మధుమేహం రోగులకు సంజీవిని ఈ పండు...



పనస పండు శరీరంలోని గ్లూకోస్, ఇన్సులిన్, గ్లైసెమిక్ స్థాయులను నియంత్రిస్తుంది. ఫలితంగా రక్తంలోని చక్కెర నిల్వలు నియంత్రణలో ఉంటుంది. పచ్చి జాక్‌ఫ్రూట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు A-C, రిబోఫ్లావిన్, మెగ్నీషియం, పొటాషియం, రాగి మరియు మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. జాక్‌ఫ్రూట్ తీసుకునేటప్పుడు, అతిగా తినడం వల్ల హాని కలుగుతుంది. కాబట్టి పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. మీ రోజువారీ ఫైబర్ అవసరాన్ని తీర్చడానికి అర కప్పు లేదా 75 గ్రాముల జాక్‌ఫ్రూట్ తినవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు పండిన జాక్‌ఫ్రూట్ కంటే పచ్చి జాక్‌ఫ్రూట్ అంటే గింజలు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది తక్కువ చక్కెర కంటెంట్, చాలా తక్కువ కేలరీల కంటెంట్ కలిగి ఉంటుంది. పచ్చి పనస కాయలో యాసిడ్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు రోజూ తీసుకునే కార్బోహైడ్రేట్స్ స్థానంలో పనస పండ్లను తీసుకోవచ్చు. ముఖ్యంగా అన్నానికి బదులు పనస పండ్లను తిన్నట్లయితే.. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. పనస పండులో ఉండే సహజసిద్ధ చక్కెరలు, ఫైబర్ ఉంటాయి. మధుమేహం రోగుల రక్తంలోని చక్కెర స్థాయిలను పనస స్థిరంగా ఉంచుతుంది. అలాగే, మధుమేహం రాకుండా నియంత్రిస్తుంది. పనస పండు గింజలను ఎండబెట్టి పొడిగా చేసుకుని తిన్నట్లయితే అజీర్తి సమస్యలు దూరమవుతాయి. అమృతం అయినా సరే అతిగా తింటే విషమం అంటారు.. అందుకే ఏదైనా సరే మితంగా తినాలి.

## రాత్రుల్లో సరైన నిద్ర పట్టడం లేదా....?




ప్రతి ఒక్కరికి నిద్ర అనేది తప్పనిసరి. సరైన నిద్ర ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాము. లేకుంటే రకరకాల సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే ఇప్పుడున్న బిజీ లైఫ్‌లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా నిద్ర అంటూ ఉండదు. నిద్రలేమి సమస్య ఉంటే అనారోగ్య సమస్యలు దరి చేరుతుంటాయి. సరైన నిద్రలేకుంటే రోజంతా సోమరితనంగా అనిపిస్తుంది. ఏ పనీ చేయాలని అనిపించదు. గాఢమైన, ప్రశాంతమైన నిద్రను పొందడం ఈ రోజుల్లో విలాసవంతమైన విషయం. బిజీ లైఫ్, వేగవంతమైన జీవనశైలి, దిగజారుతున్న ఆహారపు అలవాట్లు, ఇవన్నీ మన నిద్రపై చెడు ప్రభావాన్ని చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట నిద్ర పట్టడం లేదనే ఫిర్యాదులను మనం తరచుగా వింటుంటాం. పడుకున్న తర్వాత ఎక్కువ సేపు నిద్రపోకపోవడం ఈ రోజుల్లో సర్వసాధారణంగా మారింది. మీరు కూడా ఇలాంటి సమస్యతో సతమతమవుతున్నట్లయితే, మీరు పడుకున్న వెంటనే గాఢనిద్ర వచ్చేలా చేసే కొన్ని హెూం రెమెడీస్ గురించి మీకు చెప్పబోతున్నాం. మీకు రాత్రి మంచి నిద్ర కావాలంటే పడుకునే ముందు కొన్ని ముఖ్యమైన పనులు చేయాలి. ఆహారం తిన్న వెంటనే నిద్రపోవడం చాలా మందికి అలవాటు. మంచి నిద్ర కోసం, తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల తర్వాత నిద్రపోవాలని గుర్తుంచుకోండి. దీనితో పాటు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండటం కూడా చాలా ముఖ్యం. ప్రజలు పడుకున్న తర్వాత కూడా ఎక్కువసేపు మొబైల్ స్క్రీన్‌కి అతుక్కుపోతారు. దీని కారణంగా వారు నిద్రను కోల్పోతారు. అలాగే ఆలస్యంగా మేల్కొనరు. పడుకునే అరగంట ముందు మొబైల్‌కు దూరంగా ఉండండి. బాదం పాలు: బాదం మన మొత్తం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మీకు మంచి నిద్ర రావడానికి బాదం కూడా చాలా సహాయపడుతుంది. కొన్ని బాదంపప్పులను తీసుకుని వాటి పొడిని తయారు చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో మిక్స్ చేసి ప్రతిరోజూ నిద్రవేళకు ముందు తాగాలి. వేడి పాలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి: నిద్రపోయే ముందు ప్రతిరోజూ ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం వల్ల కూడా మంచి నిద్ర వస్తుంది.

# పన్నీర్, బట్టర్ ఎక్కువగా తింటున్నారా?



చీజ్, వెన్న చాలా మందికి ఇష్టమైన ఆహారాలు. ఇవి ఆహారపు రుచిని పెంచడంతోపాటు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, శరీర బరువును పెంచడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. కానీ, ఇవి ఏమాత్రం ఆరోగ్యకరం కాదని ICMR చెబుతోంది. అన్నం లేదా రోటీ-పరోటా లేదా వెన్నతో పిజ్జా, పనీర్ ట్రెండింగ్. వెన్న, చీజ్‌తో వివిధ రుచికరమైన వంటకాలను కూడా తయారుచేస్తారు. ఇవి హెల్తీ ఫుడ్స్ గా పేరొందినప్పటికీ వీటిలో విషాలు దాగి ఉన్నాయంటున్నారు. ఇటీవల ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అధ్యయనంలో వెన్న, చీజ్ రెండూ అత్యంత ప్రాసెస్ చేయబడిన ఆహారాలు అని వెల్లడించింది. అంటే దీర్ఘకాల సంరక్షణ కోసం వాటిలో అనేక రకాల కృత్రిమ రంగులు, స్వీటెనర్లు, రసాయనాలు వాడడం వల్ల అవి అనారోగ్యానికి గురవుతారు. ఏ ప్రాసెస్డ్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాసెస్డ్ ఫుడ్ కృత్రిమ రంగులు, చక్కెర, వివిధ రసాయనాల వాడకం వల్ల వివిధ వ్యాధులకు కారణమవుతుంది. అందువల్ల మార్కెట్‌లో ఉన్న వెన్న, చీజ్‌కు బదులుగా ఏమి తీసుకోవచ్చని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. స్వీట్ షాపుల నుండి షాపింగ్ మాల్స్ వరకు, ప్యాకేజ్డ్ చీజ్ ఇప్పుడు ఏ దుకాణంలోనైనా అందుబాటులో ఉందని ఐసీఎంఆర్ తెలిపింది. మీరు దానిని ఉపయోగించకుండా ఇంట్లోనే జున్ను తయారు చేసుకోవచ్చు. ఇంట్లో పాలతో జున్ను తయారు చేయడంలో ఇబ్బంది లేదు.


# యూరిక్ యాసిడ్ ఎందుకు వస్తుంది....?



వయస్సు 30 సంవత్సరాల కంటే తక్కువ ఉండి మీ చేతులు, కాళ్ళ నొప్పితో బాధపడుతున్నారా? వేళ్లు లేదా మణికట్టులో విపరీతమైన నొప్పి ఉంటుందా? సాధారణ నొప్పిని విస్మరించవద్దు. యురిక్ యాసిడ్ సమస్యలు కూడా చిన్న వయసులోనే రావచ్చు. ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా, ఇది వివిధ కీళ్ళు, ఆర్థరైటిస్లో నొప్పిని కలిగిస్తుంది. కిడ్నీలు కూడా పాడవుతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడానికి చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అనేక ప్యూరిన్-రిచ్ కూరగాయలు దూరంగా ఉండాలి. అనేక ఇతర టెంప్టింగ్ ఆహారాలు దూరంగా ఉండాలి. మీకు యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే, మీరు పప్పులు, అనేక కూరగాయలను తినకూడదు. ఫలితంగా, చాలామంది చేపలు, మాంసం, గుడ్లు మొగ్గు చూపుతారు. కానీ, రెడ్ మీట్ యూరిక్ యాసిడ్ సమస్యలను పెంచుతుంది.


## ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో బడ్డి ఫేం ప్రిషా సింగ్..

# స్టిల్స్ వైరల్



నిఖిల్ నటించిన స్పై సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ప్రిషా సింగ్. ఈ చిత్రంలో రెహ్మాన్ కూతురుగా కనిపించింది ప్రిషా సింగ్. నటిగా తనను తాను నిరూపించుకోవాలనే ప్రయత్నంలో ఉన్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతోంది. ప్రస్తుతం టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ హీరోగా బడ్డీ సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది ప్రిషా సింగ్. ఎప్పటికప్పుడు ట్రెండీ దుస్తుల్లో కనిపిస్తూ నెటిజన్లను ఇంప్రెస్ చేసే ఈ భామ తాజాగా బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో దిగిన స్టిల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సంప్రదాయ చీరకట్టులో, మోడ్రన్ డ్రెస్‌లో, ట్రెండీ దుస్తుల్లో కెమెరాకు ఫోజులిస్తూ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డి ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.


# లవ్, ఎమోషన్స్‌తో రాజ్ తరుణ్ తిరగబడర స్వామి ట్రైలర్



హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యువ నటుల్లో ఒకరు టాలీవుడ్ యాక్టర్ రాజ్ తరుణ్. ఈ ఏడాది నా సామి రంగ సినిమాలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటించి మంచి సక్సెస్ అందుకున్న రాజ్ తరుణ్ నటిస్తోన్న తాజా చిత్రం తిరగబడర స్వామి. పిల్లా నువ్వులేని జీవితం ఫేం ఏఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు మేకర్స్. ప్రేమ, ఎమోషన్స్, యాక్షన్ లాంటి ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. క్లాస్‌గా, మాస్‌గా పవర్ ప్యాక్‌డ్ అవతార్‌లో ఎంటర్‌టైన్ చేయబోతున్నట్టు అర్థమవుతోంది.

త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీని సురక్షా ఎంటర్‌టైన్‌మెంట్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జేబీ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమాలో మాల్వీ మల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తుండగా.. మకరంద్ దేశ్‌పాండే విలన్‌గా నటిస్తున్నాడు. రాజ్‌తరుణ్ జీ5 సిరీస్ అహ నా పెళ్లంట ప్రాజెక్ట్‌తో డిజిటల్ ప్లాట్ ఫాంలోకి ఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో భలే ఉన్నాడే సినిమాలో నటిస్తున్నాడు రాజ్ తరుణ్.

# రొమాన్స్ అంటే ఇలా ఉండాలి: మృణాల్ ఠాకూర్



మృణాల్ ఠాకూర్ ఇటీవలే కల్కి 2898 ఎడి సినిమాలో చిన్న పాత్రలో మెరిసింది. ఈ అమ్మడు రొమాన్స్ గురించి తన అభిప్రాయాలను వెల్లడించింది. "నా దృష్టిలో రొమాన్స్ అనేది చిన్న చిన్న చేష్టలతోనే అనిపిస్తుంది. మనకు నచ్చిన వాళ్ళు మనతో నిజాయితీగా ఉండడం, మన పట్ల శ్రద్ధ చూపడం, మన కోసం కొన్ని చిన్న పనులు చేయడం, మన ఆలోచనలో ఉండడం గొప్ప రొమాంటిక్ చర్య అనేది నా ఉద్దేశం. చిన్న టచ్ చాలు" ఇలా తన దృష్టిలో రొమాన్స్ అంటే ఇది అని చెప్పింది ఈ భామ. మృణాల్ ఠాకూర్‌కి తెలుగులో చాలా క్రేజ్ ఉంది. అయితే హీరోయిన్‌గా మరో తెలుగు సినిమా కోసం ఆమె ఎదురుచూస్తోంది. మరోవైపు హిందీలో ఒక మూవీ చేస్తోంది. ఒక బడా బాలీవుడ్ మూవీ కూడా ఒప్పుకుంది. బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్.. ఒక్క మూవీతో టాలీవుడ్ లో మంచి పేరు దక్కించుకున్న విషయం తెలిసిందే. సీతారామం సినిమాలో మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ కు జోడీగా నటించి సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. అటు నార్త్ లో.. ఇటు సౌత్ లో సినిమాలు చేస్తూ దూసుకెళ్తోంది. మూవీల సెలక్షన్ విషయంలో అందరినీ ఆకట్టుకుంటుకున్న సిల్వర్ స్క్రీన్ సీత.. రీసెంట్ గా కల్కి 2898 ఏడీలో నటించింది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీలో కూడా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది మృణాల్ ఠాకూర్. అల్ట్రా గ్లామరస్ ఫోటోస్ ను పోస్ట్ చేస్తుంటోంది. తెలుగు సినిమాల్లో సంప్రదాయంగా కనిపించినా.. నెట్టింట మాత్రం అందాలు ఆరబోస్తూ సందడి చేస్తుంటోంది. టైట్ ఫిట్ ఔట్ ఫిట్స్ లో స్కిన్ షోతో ఫిదా చేస్తుంటోంది. తాజాగా ఫ్యాషన్ స్టైలిస్ట్ నమిత అలెగ్జాండర్.. మృణాల్ క్రేజీ పిక్స్ ను షేర్ చేసింది. మ్యాగ్ జైన్ కోసం దిగిన ఫోటోలను పోస్ట్ చేసింది అందులో ఒక్కో ఫోటో వేరే లెవెల్ ఉంది. బ్లాక్ కలర్ జంప్ సూట్ లో మృణాల్ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. ఎద అందాలతో కవ్విస్తోంది. లాంగ్ ఫ్రాక్ డ్రెస్ లో ఓపెన్ బ్యాక్ తో ఫిదా చేస్తోంది. ట్రెడిషనల్ స్లీవ్ లెస్ డ్రెస్ లో మైండ్ బ్లాక్ చేస్తోంది. తన చూపుతోనే అందరినీ మాయ చేస్తోంది.




# 'జనక అయితే గనక' ఫస్ట్ లుక్ రిలీజ్

హీరోగా వరుస విజయాలను అందుకుంటున్న వెర్సటైల్ యాక్టర్ సుహాస్ మరోసారి డిఫరెంట్ మూవీతో అలరించటానికి సిద్ధమవుతున్నారు.

సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో సుహాస్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనింగ్ కోర్టు డ్రామా 'జనక అయితే గనక'. ఈ సినిమాకి హర్షిత్ రెడ్డి, హన్సిత రెడ్డి నిర్మిస్తున్నారు. కాగా, తాజాగా 'జనక అయితే గనక' ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు మేకర్స్. దాంతో పాటు మూవీ టీజర్ ఈ నెల 4న రిలీజ చేయనున్నట్టు ప్రకటించారు.

# ఐపీవోతో కంపెనీలకు ఇంత లాభమా.....?




స్టాక్ మార్కెట్ గురించి ఇటీవల ప్రజలకు అవగాహన బాగా పెరిగింది. వివిధ కంపెనీల షేర్లను కొనడం, అమ్మడం చేస్తున్నారు. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు బాగా పెరిగాయి. అయితే స్టాక్ మార్కెట్ లోకి కంపెనీలు ఎలా ప్రవేశిస్తాయి. తమ వాటాలను ఎలా విక్రయిస్తాయనే విషయంపై అవగాహన తక్కువగా ఉంటుంది. అయితే ఇటీవల కంపెనీలు ఐపీఓలకు ఎక్కువగా వెళ్తున్నాయి. దీంతో ఐపీఓ అంటే ఏమిటి అన్న ప్రశ్నలు కూడా చాలా మంది నెటిజనులు గూగుల్ ని అడుగుతున్నారు. ఈ క్రమంలో అసలు ఐపీఓ అంటే ఏమిటి? కంపెనీలు ఐపీఓకి వెళ్లడం వల్ల లాభాలు ఏంటి? దానిలో ప్రజలు ఎలా భాగస్వాములు కావొచ్చు? తెలుసుకుందాం.. స్టాక్ మార్కెట్ లో కంపెనీలు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) విధానం ద్వారా తమ షేర్ల విక్రయాలు చేస్తాయి. ఇందుకోసం సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అనుమతి తీసుకుంటాయి. సాధారణంగా కంపెనీలు తమ వ్యాపారాన్ని విస్తరించడం, ఉత్పత్తిని పెంచుకోవడం, నష్టాలను పూడ్చుకోవడం కోసం ఐపీవోకు వస్తాయి. దీని ద్వారా తమ వాటాలను ప్రజలకు విక్రయిస్తాయి. తద్వారా మూలధనాన్ని సేకరించుకుని వ్యాపారాన్ని విస్తరించుకుంటాయి. ఐపీవో విధానంలో పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి ప్రైవేటు కంపెనీలు తమ వాటాలను విక్రయించి మూలధనాన్ని సేకరిస్తాయి. ఈ విధానంలో కంపెనీ బిడ్డింగ్ విండో మూడు రోజులు తెరిచి ఉంటుంది. ఈ సమయంలో పెట్టుబడిదారులు ఆ కంపెనీ షేర్ల కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఆ తర్వాత కేటాయింపు ప్రక్రియ జరుగుతుంది. ఇది పెట్టుబడిదారుల నుంచి వచ్చిన ప్రతిస్పందనపై ఆధారపడి ఉంటుంది. వివిధ అంశాలు ఈ కేటాయింపు ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. అయితే స్టాక్ మార్కెట్ లోకి కంపెనీలు ఎలా ప్రవేశిస్తాయి. తమ వాటాలను ఎలా విక్రయిస్తాయనే విషయంపై అవగాహన తక్కువగా ఉంటుంది. అయితే ఇటీవల కంపెనీలు ఐపీఓలకు ఎక్కువగా వెళుతున్నాయి. దీంతో ఐపీఓ అంటే ఏమిటి అన్న ప్రశ్నలు కూడా చాలా మంది నెటిజనులు గూగుల్ ని అడుగుతున్నారు.

## ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్ సూచీలు..




**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు వీటిపై ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 80 పాయింట్ల లాభంతో 79,113 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 12 పాయింట్లు ఎగబాకి 24,023 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 83.39 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, టాటా స్టీల్, నెస్లే ఇండియా, టీసీఎస్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ఎం అండ్ ఎం, రిలయన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్ అండ్ టీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టైటన్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు గతవారం నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా సూచీలు లాభాల బాటలో పయనిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 86.42 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం నికరంగా రూ. 23 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ. 6,658 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు. స్టాక్ మార్కెట్లు ఈ వారం చాలా తక్కువ శ్రేణిలోనే కదలాడొచ్చని విశ్లేషకులు అంటున్నారు. కొద్ది రోజుల ర్యాలీతో షేర్ల ధరలు అధిక స్థాయిలకు చేరడం ఇందుకు కారణంగా నిలవవచ్చని చెబుతున్నారు.

## తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర.....!




వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధర గరిష్ఠంగా రూ. 32 వరకు తగ్గింది. దిల్లీలో ప్రస్తుత ధర రూ. 1,646కు దిగొచ్చింది. కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. కొన్ని నెలలగా వాణిజ్య సిలిండర్ ధరతగ్గుతూ వస్తున్న విషయం తెలిసిందే. జూన్ 1న 19 కిలోల సిలిండర్ ధరను రూ. 69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారంట్లు సహా ఇతర వ్యాపారులకు దీంతో ఊరట లభిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్- సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీనెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ, సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్‌లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ. 855, విజయవాడలో రూ. 844, విశాఖపట్నంలో రూ. 811గా ఉంది. మరోవైపు లీటర్ పెట్రోల్ ధర హైదరాబాద్‌లో రూ. 107.41, విజయవాడలో రూ. 109.73, విశాఖపట్నంలో రూ. 108.29గా ఉంది.

# నిస్సాన్ నుంచి కొత్త ఎస్‌యూవీ..!

దేశంలోని రహదారులపై మరో అత్యాధునిక కారు పరుగులు పెట్టనుంది. లేటెస్ట్ ఫీచర్లతో ప్రముఖ బ్రాండ్ కారు త్వరలో విడుదల కానుంది. నిస్సాన్ ఆటోమొబైల్ సంస్థ తన నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ఎస్ యూవీని ఆవిష్కరించడానికి సన్నాహాలు చేసింది. జీప్ మెరిడియన్, టయోటా ఫార్చ్యూనర్, ఎంపీ గ్లోస్టర్, స్కోడా కొడియాక్, వీడబ్ల్యూ టిగువాన్‌లతో ఈ కారు పోటీపడుతుందని భావిస్తున్నారు. నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ప్రత్యేకతలు, ధర, ఇతర వివరాలను తెలుసుకుందాం. నిస్సాన్, రెనాల్ట్ సంయుక్తంగా ఎక్స్ ట్రైల్ ఎస్ యూవీని అభివృద్ధి చేశాయి. ఇది సీఎంఎఫ్-సి ప్లాట్ ఫాంపై ఆధారపడి పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా బలమైన హైబ్రిడ్‌తో సహా బహుళ పవర్‌ట్రెయిన్ ఎంపికలతో అందించనున్నాయి. అయితే మన దేశంలో సింగిల్ ఇంజిన్ ఆప్షన్ లో మాత్రమే అందుబాటులో ఉంటుందని భావిస్తున్నారు. నిస్సాన్ మోటార్ ఇండియా కంపెనీ తన నిస్సాన్ ఎక్స్-ట్రైల్ ఎస్ యూవీని టీజ్ చేసింది. అయితే దాదాపు రెండేళ్ల క్రితమే దీనిని కంపెనీ పరిచయం చేసింది. 2022 నవంబర్ లోనే ఎక్స్ ట్రైల్ ను ప్రదర్శించింది. చివరకు దేశ మార్కెట్ లో విడుదల చేయడానికి రంగం సిద్ధం చేసింది. దీని ధర రూ. 40 లక్షల కంటే ఎక్కువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. గతంలో ఈ కారును ప్రదర్శనకు ఉంచినప్పుడు మార్కెట్ నిపుణులు అనేక అంచనాలు వేశారు. జీప్ మెరిడియన్, టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్, స్కోడా కొడియాక్, వీడబ్ల్యూ టిగువాన్‌లతో పోటీపడుతుందని భావించారు. గతంలోనూ.. దేశంలో నిస్సాన్ ఎక్స్ ట్రైల్ కారును విక్రయించడం ఇదే ప్రథమం కాదు. గతంలో ఈ కారు అమ్మకాలు జరిగాయి. తర్వాత ఆ సంస్థ వాటిని ఆపివేసింది. ఇప్పుడు కొత్తగా నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ఎస్ యూవీ విక్రయాలు జరగనున్నాయి. కాగా.. ప్రపంచవ్యాప్తంగా ఎక్స్ ట్రైల్ ఐదు, ఏడు సీట్ల కాన్ఫిగరేషన్‌లలో అందుబాటులోకి రానుంది. అయితే మన దేశంలో ఎలా రానుందో కచ్చితంగా ఆధారాలు లేవు. ఇది 1.5 లీటర్ మూడు సిలిండర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ తో వస్తుందని భావిస్తున్నారు. ప్రత్యేకతలు.. నిస్సార్ ఎక్స్ ట్రైల్ ఎస్ యూవీ కారు పొడవు 4.6 మీటర్లకు పైగా, వీల్ బేస్ 2,705 ఎంఎంగా ఉంటుంది. డిజైన్ పరంగా చ్ఛాలా ఆకట్టుకుంటోంది. పెద్ద గ్రిల్‌తో స్ప్లిట్ ఎల్ ఈడీ హెడ్‌లైట్ సెటప్, 19 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఇంటిగ్రేటెడ్ స్పాయిలర్, డిఫ్యూజర్‌తో కూడిన ఎల్‌ఈడీ టైల్‌లైట్లు దీని ప్రత్యేకతలు. ఇతర విషయాలు.. నిస్సాన్ ఎక్స్ ట్రైల్ కారులో ఇంకా అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. వైర్‌లెస్ ఆపిల్ కార్ ప్లే/ ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన ఫ్రీ స్టాండింగ్ 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, కనెక్ట్ చేయబడిన కార్ టెక్, త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్, పవర్డ్ టెయిల్‌గేట్, మెమరీ ఫంక్షన్‌తో కూడిన హీటెడ్ పవర్డ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. స్పీకర్ ప్రీమియం బోస్ సరౌండ్ సౌండ్ సిస్టమ్, పనోరమిక్ సన్‌రూఫ్, పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, హెచ్ యూడీ డిస్‌ప్లే, అడాస్, 360 డిగ్రీల కెమెరా తదితర వాటిని ఏర్పాటు చేశారు.




# అమెరికాలో ఆవాల నూనె నిషేధం..?



భారతదేశానికి ఇష్టమైన ఆవనూనె అమెరికాలో నిషేధించారు. వంట కోసం ఆవాల నూనె కాకుండా, ఆలివ్ నూనె, లిన్సీడ్ ఆయిల్, నువ్వుల నూనె, వేరుశెనగ, కొబ్బరి నూనె వంటి అనేక రకాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ, భారతదేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో చాలా వంటకాల్లో ఆవాల నూనెతో వండుతారు. ఇదిలావుండగా, అమెరికా, యూరప్‌లలో ప్యాకెట్లలో కూడా తినకూడదని సూచించారు. నివేదికల ప్రకారం, కెనడా, ఆస్ట్రేలియాలో కూడా ఆవనూనెలో వంట చేయడం నిషేధించారు. మస్టర్డ్ ఆయిల్‌లో యాంటీఆక్సిడెంట్లు, అనేక ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా నగరాల్లో కూడా ప్రజలు దీనిని చాలా ఆరోగ్యకరమైనదిగా భావిస్తారు. అలాంటప్పుడు అమెరికాతో సహా ప్రపంచంలోని కొన్ని దేశాల్లో దీన్ని తినడం ఎందుకు నిషేధించబడింది? దాని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకుందాం. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ వంటి గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల ఆవాల నూనెలో ఔషధ గుణాలు ఉన్నాయి. దాని సహాయంతో విషపూరిత మూలకాలు శరీరం నుండి బయటకు వస్తాయి. శరీరంలో వాపు ఉంటే, అది తగ్గించడానికి మొదలవుతుంది. ఇది జుట్టు, చర్మానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అందుకే ఇది భారతదేశంలో సురక్షితంగా, ఆరోగ్యానికి చాలా మంచిదిగా పరిగణించబడుతుంది. దీని కారణంగా భారతదేశంలోని దాదాపు ప్రతి ఇంట్లో ఆవాలతో వండిన వస్తువులను మాత్రమే తింటారు. నివేదికల ప్రకారం.. యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆవాల నూనెను నిషేధించింది. ఇందులో ఎరుసిక్ యాసిడ్ ఉందని, ఇది ఏదో ఒక రూపంలో మన ఆరోగ్యానికి హానికరమని ఆ శాఖ విశ్వసిస్తోంది. ఎరుసిక్ అనేది జీవక్రియ జరగని కొవ్వు ఆమ్లం అని నిపుణులు అంటున్నారు. ఇది మెదడు కణాలను దెబ్బతీస్తుంది. అలాగే ప్రతిరోజూ తీసుకోవడం వల్ల బరువు కూడా పెరుగుతుంది. జ్ఞాపకశక్తి దెబ్బతినడం వల్ల ఎరుసిక్ యాసిడ్ కలిగిన మస్టర్డ్ ఆయిల్ నిషేధించబడింది. దీని మితిమీరిన వినియోగం మన జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుందని, చిన్నవయసులోనే ఫ్యాటీ లివర్ బారిన పడుతున్నామని అనేక అధ్యయనాలు కూడా వెల్లడించాయి. ఇదిలావుండగా, అమెరికా, యూరప్‌లలో ప్యాకెట్లలో కూడా తినకూడదని సూచించారు. నివేదికల ప్రకారం, కెనడా, ఆస్ట్రేలియాలో కూడా ఆవనూనెలో వంట చేయడం నిషేధించారు. మస్టర్డ్ ఆయిల్‌లో యాంటీఆక్సిడెంట్లు, అనేక ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

అలాంటప్పుడు అమెరికాతో సహా ప్రపంచంలోని కొన్ని దేశాల్లో దీన్ని తినడం ఎందుకు నిషేధించబడింది? దాని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకుందాం.

## నిస్సాన్ నుంచి కొత్త ఎస్‌యూవీ...



మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో అనేక కంపెనీలు తప్ప ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో టాప్ బ్రాండ్లు చాలానే ఉన్నాయి. అలాంటి బ్రాండ్లలో ఒకటైన ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్ మేకర్ ఈబైక్‌గో తన కొత్త మువీ 125 5జీ ఎలక్ట్రిక్ స్కూటర్ ను పరిచయం చేసింది. ఈ కొత్త ఈ-స్కూటర్ ఇప్పటికే ఈ కంపెనీ నుంచి అందుబాటులో ఉన్న 4జీ మోడల్ స్థానాన్ని భర్తీ చేయనుంది. భారతీయ వినియోగదారుల అవసరాలు, వారి కోరుకుంటున్న అంశాలను జోడించి ఈ కొత్త స్కూటర్ తీసుకువచ్చినట్లు ఈబైక్ గో కంపెనీ ప్రకటించింది. ఈ కొత్త స్కూటర్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. కొత్త మువీ 125 5జీ ఎలక్ట్రిక్ స్కూటర్ 100కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. దీనిలో 5కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది మూడు గంటల సమయంలోనే సున్నా నుంచి 80 శాతం బ్యాటరీ చార్జ్ అవుతుంది. ఇది మార్కెట్లో ఉన్న ఇతర స్కూటర్ల చార్జింగ్ టైంతో పోల్చితే చాలా తక్కువ సమయం అని కంపెనీ పేర్కొంది. ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లో స్మార్ట్ ఎల్‌ఈడీ డిజిటల్ డిస్ ప్లే డ్యాష్ బోర్డు ఉంటుంది. మొబైల్ యాప్ తో కనెక్ట్ చేసిన అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ కొత్త స్కూటర్ గురించి ఈబైక్ గో ఫౌండర్ అండ్ సీఈఓ డాక్టర్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లడుతూ అర్బన్ మొబిలిటీలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చేందుకు నడుం బిగించామన్నారు. అందులో భాగంగానే కొత్త రవాణా సాధనాలను పరిచయం చేస్తున్నట్లు చెప్పారు. వాటిల్లో మువీ 125 5జీ ఈ-స్కూటర్ భారతీయ వినియోగదారులకు సరిగ్గా సరిపోతుందని, వారి అవసరాలకు అనుగుణంగా తయారు చేసినట్లు చెప్పారు.

# మిస్సైయిన అమ్మాయిని 48 గంటలలో పట్టుకున్నాం: పవన్ కల్యాణ్



కాకినాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ”ఇటీవల భీమవరంకి చెందిన తేజశ్విని కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. . పోలీసులు 48 గంటలలో వాళ్ళను అద్భుతముగా పట్టుకున్నారు.. జమ్మూ కాశ్మీర్ లో ఆ అమ్మాయిని గుర్తించారు.. ఇటువంటి బాధలు ఐదేళ్లు పడ్డారు.. గతంలో ఇదే పోలీసు.. ఇదే ప్రభుత్వం.. గత ప్రభుత్వం లో 30 వేలు అమ్మాయిలు మిస్ అయ్యారు.. ఇంత మంది అమ్మాయిలు మిస్ అయితే మనం ఎందుకు ప్రత్యేక సెల్ పెట్టకూడదని క్యాబినెట్ లో ప్రస్తావిస్తామన్నారు. పోలీసులకి నిధులు కొరత ఉంది.. 9 నెలల క్రితం మాయమైన అమ్మాయి జాడ తెలుసుకున్న పోలీస్ వ్యవస్థకి ధన్యవాదాలు తెలిపారు అని డిప్యూటీ సీఎం. అయితే, ఒక అమ్మాయి మిస్ అయ్యి 24 గంటలు అయితే మరచిపో అంటారు.. నేను ప్రగల్భాలు పలకను.. ఫలితాలు చూపిస్తాను అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తా. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది.


గత ప్రభుత్వం అడ్డగోలుగా నిధులు తీసుకుని పంచాయతీలకి ఇవ్వలేదని.. నిధుల కొరత ఉంది అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో సిబ్బంది కొరత ఉందన్నారు. కోరింగ ఫారెస్ట్ లో అరుదైన ఫిషింగ్ క్యాట్ గణన చేయాలి.. దేశంలో అన్ని రాష్ట్రాలకి ఏపీ తలమానికంగా ఉండాలి.. మడ అడవులను రక్షించుకోవాలి.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ ముందు ఉండాలి.. పంచాయతీలకు ఇన్ని సంవత్సరాలు నిధులు రాలేదు అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో ఈ ఐదేళ్ల లో ఏడాదికి రూ. 1000 కోట్లు పంచాయతీలకు రావాల్సి ఉంటుంది.. పిఠాపురంలో 40 పంచాయతీలలో నిధులు లేవు.. హోప్ ఐ ల్యాండ్ లో మడ అడవులను కాపాడుకుంటూ.. ఏకో టూరిజంతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది అని పవన్ తెలిపారు.

**త్వరలో ఉప్పాడ తీరాన్ని పరిశీలిస్తా..**

ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలి” అని పవన్ కల్యాణ్ అన్నారు.

ప్రభుత్వమంటే అల్లా ఉద్దీన్ అద్భుత ద్వీపము కాదు.. గత ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కేశారు.. ఏ నిధులు దేనికి కేటాయించాలో వాటికి గత ప్రభుత్వం కేటాయించలేదు.. ఈ ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యం.. అగ్రికల్చర్ టూరిజం మరింత ముందుకు వెళ్ళాలి.. పోలీసులు, హోం గార్డులు సమస్య నా దృష్టిలో ఉంది అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం: కెటిఆర్



హైదరాబాద్: తెలంగాణ ప్రజల కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మంగళవారం ఆయన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ తెర్లై పోతే సంకలు గుద్దుకుందామని చూసిన వంకరబుద్ధిగాళ్లకు ఈర్ష్య అసూయ పుట్టించి, కన్నుకుట్టించిన మా వరప్రదాయిని కాళేశ్వరం అని ప్రశంసించారు. తలాపున గోదారి గలగల పారుతున్న తనువంతా ఎడారై ఎండిన శాపానికి విమోచనం కాళేశ్వరం, సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న మా చేను చెలకలు నదీ జలాలతో తడవాలంటే ఎత్తిపోతలే శరణ్యమని, దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం అని కెటిఆర్ తెలియజేశారు. శిథిల శివాలయంగా పాడుబడిపోయిన శ్రీరామ్ సాగర్ కు పునరుజ్జీవమిచ్చిన పుణ్య వరం కాళేశ్వరం, నీళ్లు రాక..ఒట్టిపోయిన నిజాంసాగర్ కు నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం, మండుటెండల్లో చెరువులను మత్తళ్లు దూకించిన మహాత్యం కాళేశ్వరం, మా తపనకు..ఆలోచనకు... అన్వేషణకు జలదౌత్యానికి %౮% నిదర్శనం కాళేశ్వరం అని కొనియాడారు. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని కాంగెస్ వారి అజ్ఞానం, ఎక్కడో ఒక లోపం తలెత్తడం సహజం సరిదిద్దుకోగలమని, రాజకీయ కుళ్ళు కుతంత్రాలను దిష్టి చూపులను తట్టుకోగలమని, మీ ఏడుపే మా ఎదుగుదల అని కెటిఆర్ తెలిపారు.

# చంద్రబాబుతో మాట్లాడి ఆ ఏడు మండలాలను కలపాలి: హరీష్ రావు



హైదరాబాద్: దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామాలను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్చిదిద్దారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి హరీష్ రావు మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని చురకలంటించారు. సర్పంచ్, జిల్లా పరిషత్ సభ్యుల కాలం ముగిసినా కూడా ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. పంచాయతీల్లో 87 ట్రాక్టర్లు ఉంటే ఇప్పుడు 12,769 ట్రాక్టర్లు ఉన్నాయని హరీష్ రావు తెలియజేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు ఏడు పైసలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడతో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడి ఏడు మండలాలతో పాటు లోయర్ సీలేరు తెలంగాణ తీసుకవచ్చేలా ప్రయత్నం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం చంద్రబాబుపై ఆధారపడి ఉందని, చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి ఏడు మండలాలను తెలంగాణలో కలిపాలని రేవంత్ రెడ్డిని కోరారు. రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నారని, వీడియో చూస్తే కన్నీళ్లు ఆగడం లేదని, కాంగ్రెస్సే రైతు ఆత్మహత్యకు కారణమని ఆయన ఆరోపణలు చేశారు.

# భద్రాచలం విలీన గ్రామాలపై చొరవతీసుకోండి

## - రేవంత్ కు మంత్రి తుమ్మల లేఖ



**భద్రాచలం:** భద్రాచలం విలీన గ్రామ పంచాయితీల పై చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఇద్దరు సీఎం లు రేవంత్ రెడ్డి చంద్రబాబు ఆరో తేదీన భేటీ నేపథ్యంలో ఏపీ లో విలీనమైన ఎటపాక గుండాల పురుషోత్తమ పట్నం.. కన్నాయిగూడెం పిచుకుల పాడు గ్రామ పంచాయితీలను భద్రాచలం లో కలపాలని విన్నవించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ లో విలీనమైన ఏడు మండలాలు.. భద్రాచలం పట్టణం మినహా మిగతా గ్రామాలు ఏపీ లో విలీనం అయ్యాయని, .శ్రీ రాముడు కొలువైన రామాలయం తో టెంపుల్ టౌన్ గా భద్రాచలం ఉందన్నారు. భద్రాచలం పట్టణం శివారు నుంచి ఏపీ లో విలీన మవ్వడం తో డంపింగ్ యార్డుకు స్థలం లేదని, భద్రాచలం నుంచి చర్ల ప్రధాన రహదారి లో ఎటపాక ఆంధ్రాలో కలవడం తో అంతరాష్ట్ర సరిహద్దు సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి తుమ్మల అన్నారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్ళేవారు ప్రధాన రహదారి పై ప్రయాణం లో విలీన గ్రామాల వల్ల ఏపీ మీదుగా రాకపోకల్లో సాంకేతిక పాలనాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. .భద్రాచలం రామాలయం దేవస్థానం భూములు పురుషోత్తమ పట్నం గ్రామంలో ఉండటం తో భూములు పై ఆలయ అధికారులు పర్యవేక్షణ కు పాలనా పరమైన ఇబ్బందులు ఉన్నాయని, భద్రాచలం అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయితీల వారు తెలంగాణ లో కలపాలంటూ పంచాయితీ తీర్మానాలు చేశారన్నారు. .ప్రజా విజ్ఞప్తులు దృష్టిలో పెట్టుకొని భౌగోళిక పరమైన విభజన తో ఇబ్బందులు పడుతున్న ఐదు గ్రామ పంచాయితీలను ఇద్దరు ముఖ్యమంత్రులు పరిపాలనా సౌలభ్యం ప్రజా సంక్షేమం కోసం భద్రాచలం లో కలిపేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రి తుమ్మల లేఖలో విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ హిందుత్వాన్ని అవమానించలేదు: ఉద్ధవ్ థాకరే



ముంబై: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హిందుత్వాన్ని అవమానించలేదని పేర్కొంటూ శివసేన (యూబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మంగళవారం సమర్థించారు. బిజెపిని లక్ష్యంగా చేసుకుని రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన ప్రసంగం దుమారం రేపిందన్నది తెలిసిన విషయమే. “రాహుల్ గాంధీ ప్రసంగం నేను విన్నాను. మేమేమీ హిందుత్వాన్ని అవమానించము , దానిని సహించము. ఇందులో రాహుల్ జీ కూడా ఉన్నారు. రాహుల్ జీ బిజెపి హిందుత్వ కాదని అన్నారు. నేను బిజెపిని వదిలిపెట్టాను, హిందుత్వాన్ని కాదు అని చాలా స్పష్టంగా చెప్పారు” అని థాకరే తెలిపారు. “ఆయన (గాంధీ) శివుడి ఫోటోను చూపించడానికి ప్రయత్నిస్తున్నాడు, కానీ అది కూడా నిషేధించబడింది. ఇది హిందుత్వమా? రాహుల్ జీ హిందుత్వాన్ని అవమానించాడని నేను అనుకోను. మన హిందుత్వం పవిత్రమైనది” అన్నారు ఠాక్రే.


# మాకు 80 ఎంపి సీట్లు వచ్చిన ఇవిఎంలపై నమ్మకం లేదు: అఖిలేష్



ఢిల్లీ: అయోధ్యలో ఎస్‌పి అభ్యర్థి గెలుపు శ్రీరాముడి తీర్పు అని ఎస్‌పి అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్ తెలిపారు. అయోధ్యంలో అసత్యంపై సత్యం గెలిచిందని, రామమందిరంపై బిజెపి రాజకీయాలు చేసి ఓడిపోయిందని ధ్వజమెత్తారు. పార్లమెంటు సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అఖిలేష్ ప్రసంగించారు. గంగానదిని శుభ్రం చేయనందుకే ఉత్తర ప్రదేశ్ ఓటర్లు బిజెపికి బుద్ధి చెప్పారని, యుపిలో వర్షాలకు నగరాలన్నీ చెరువులుగా మారాయని, పదేళ్లలో యుపిలో బిజెపి ఎం అభివృద్ధి చేయలదేని, ఢిల్లీలాగా యుపిలో ఒక్క ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించలేదని, పిఎం మోడీ చేసి వాగ్ధానాలను మర్చిపోయారని అఖిలేష్ మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమిదే నైతిక విజయమని, ఎన్‌డిఎ నడిచే ప్రభుత్వం కాదు అని, పడిపోయే ప్రభుత్వం అని, బిజెపి 400 సీట్ల ఎజెండా ఫెయిల్ అయ్యిందని చురకలంటించారు. ఆకలి, సంతోషం సూచిల్లో ఎక్కడున్నామో ముందు చూసుకోవాలని. ఆ తరువాత ట్రిలియన్ డాలర్ల ఎకానమీపై ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో పంటకు మద్దతు ధర దక్కడం లేదని, ఎన్‌డిఎ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వదలుచుకోలేదని, అందుకే పేపర్ల లీకులు జరుగుతున్నాయని అఖిలేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవిఎంలు తొలగించేదాకా తమ పోరాటం ఆగదని, యుపిలో ఎస్‌పి 80 ఎంపి సీట్లు గెలిచినా ఇవిఎంలపై నమ్మకం లేదన్నారు.

# పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు.. రేవంత్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు, జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీలు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజీల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డిజీల్ పోయిస్తున్నారు. నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లలో ముఖ్యమైన కంటెంట్ అదృశ్యం.. మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లతో పాటు పలు సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ముఖ్యమైన సమాచారం అదృశ్యం కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లోని ముఖ్యమైన సమాచారాన్ని కనిపించకుండా చేశారు. కొన్ని ముఖ్యమైన వెబ్‌సైట్లను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రారంభంలో మెయింటెనెన్స్ ఇష్యూ పేరిట ఆ ప్రముఖ సైట్లను ప్రజలకు దూరంగా ఉంచారు. కానీ ఇది ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే చేసినట్లు అనిపిస్తుంది. ఈ వెబ్‌సైట్ల నుంచి ముఖ్యమైన సమాచారం అదృశ్యం కావడం, కొన్ని వెబ్‌సైట్లు మాయం కావడం వెనుకాల పాలకుల హస్తం ఉండొచ్చు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ సీఎంగా పరిపాలన కొనసాగించారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com